ఈనాడు
నిజామాబాద్
బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు

భద్రత బలోపేతం

పండగల వేళ పోలీసుల అప్రమత్తం



నిజామాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: గణేశ్ ఉత్సవాలు, బక్రీద్ నేపథ్యంలో కమిషనరేట్ అధికారులు అప్రమత్తమయ్యారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సీపీ కార్తికేయ ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. ప్రధానంగా మూగజీవాల అక్రమ రవాణాను నిలువరించటానికి వీలుగా జిల్లాలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. సాలూర, కందకుర్తి, యంచ, పోచంపాడ్, అర్సపల్లి, ముబారక్‌నగర్, కంఠేశ్వర్, బోర్గాం(పి), మాధవనగర్, ఇందల్‌వాయి ప్రాంతాల్లో మొత్తం 10 చెక్‌పోస్టులు ప్రస్తుతం నడుస్తున్నాయి. వీటిల్లో 24 గంటల పాటు తనిఖీలు నిర్వహిస్తున్నారు. వీటికి అదనంగా ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. కేవలం శాంతి భద్రతల కోసమే ఈ ప్రత్యేక బృందాలు పని చేయనున్నాయి. అదనంగా మఫ్టీ సిబ్బందిని కూడా రంగంలోకి దించారు. వీరు రోజంతా ప్రధాన సంఘటనపై నిఘా ఉంచి తదుపరి చర్యల నిమిత్తం సమాచారం చేరవేస్తారు. కమిషనరేట్‌లోని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని సీపీ కార్తికేయ సూచించారు. శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. వదంతులు నమ్మకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

జలదారి

◆ ప్రధాన, ఉప, చిన్న కాల్వల స్థానంలో పైపులైన్లు
◆ రాష్ట్రంలోనే తొలిసారిగా
◆ 5,600 కి.మీ. వేయనున్నారు

ఈనాడు, నిజామాబాద్


కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో 21 ప్యాకేజీ కింద నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు పంట కాల్వల ద్వారా కాకుండా పైపులైను నుంచి పొలాల్లోకి మళ్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకొంది. ఈ తరహాలో చేపట్టనున్న ప్రాజెక్టు రాష్ట్రంలో ఇదే మొదటిది కావడం విశేషం. సాగు నీటి పారుదలశాఖ అధికారులు ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను నెల క్రితమే ప్రభుత్వానికి పంపారు. రెండు, మూడు రోజుల్లో పైపులైన్ల నిర్మాణానికి వీలుగా సర్కారు పచ్చజెండా ఊపనుంది. వారం క్రితమే అనుమతులు రావల్సి ఉంది. మంచిప్ప-కొండెం రిజర్వాయరు నిర్మాణానికి వీలుగా మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ ఉన్న నేపథ్యంలో ఉత్తర్వులు ఆగాయి. అనుమతులు రాగానే అధికారులు సమగ్రసర్వే నిర్వహించి ప్రభుత్వానికి తుది నివేదిక పంపితే పైపులైను నిర్మాణానికి అంచనా వ్యయం తేలనుంది. పైపులైన్లు వేయడం వల్ల నీరు ఆదా కానుంది.

1. శ్రీరాంసాగర్ వెనుక జలాలను నవీపేట మండలం బినోల వద్ద (2.20 కి.మీ) అనుసంధానం కాల్వ ద్వారా తరలిస్తారు.
2. ఆశాకాలనీ వద్ద తవ్విన సొరంగంలోకి చేరుతుంది. 17.9 కి.మీ. మేర సొరంగమార్గంలో నీరు ప్రవహించి సారంగాపూర్ వద్ద పెద్దబావి(సర్జ్‌పూల్)లోకి చేరుతుంది.
3. పెద్దబావి నుంచి నీటిని ఎత్తిపోస్తే 8.75 కి.మీ.లు నిర్మించిన కాల్వ ద్వారా నిజామాబాద్ గ్రామీణ మండలం మాసాని చెరువులోకి చేరుతుంది. ఈ ప్యాకేజీ కింద ఆయకట్టు లేదు.
4. మాసాని చెరువు నుంచి (1.60 కి.మీ. మేర అనుసంధాన కాల్వ తవ్వి) నిజాంసాగం ప్రధాన కాల్వలోకి 8 టీఎంసీల నీటిని తరలిస్తారు.
5. తర్వాత (14.40 కి.మీ మేర) డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి వరకు నిజాంసాగర్ కాల్వలో ప్రవహిస్తుంది.
6. ఇక్కడి నుంచి జక్రాన్‌పల్లి మండలం పడకంటి చెరువుకు మళ్లిస్తారు. తర్వాత వేల్పూరు, భీమ్‌గల్, మోర్తాడ్, కమ్మర్‌పల్లి మీదుగా జగిత్యాల జిల్లాకు వెళ్తుంది.
7. మాసాని చెరువు నుంచి 17 టీఎంసీల నీటిని 2.4 కి.మీ. మేర అనుసంధాన కాలువ ద్వారా మళ్లిస్తారు.
8. తర్వాత 8.8 కి.మీ. నిర్మించిన సొరంగం ద్వారా మంచిప్ప-కొండె రిజర్వాయరుకు తరలిస్తారు.
9. ఇక్కడ నుంచి నిజామాబాద్ గ్రామీణం, డిచ్‌పల్లి, ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ మండలం వరకు ప్రధాన పైపులైను ద్వారా నీటిని తరలిస్తారు.

మండలం	అందనున్న నీరు (ఎకరాల్లో)
ధర్పల్లి	27,283
డిచ్‌పల్లి	18,554
ఇందల్వాయి	12,368
జక్రాన్‌పల్లి	10,547
సిరికొండ	21,721
నిజామాబాద్ గ్రామీణం	169
ముప్కాల్	15,669
మాక్లూరు	1,241
భీమ్‌గల్	25,652
కమ్మర్‌పల్లి	17,745
మోర్తాడ్	19,586
ఏర్గట్ల	316
వేల్పూరు	6,503
జగిత్యాల జిల్లా	
మెట్‌పల్లి	12,442
ఇబ్రహీంపట్నం	7,537
మొత్తం	1,97,968

1.5 మీటరు లోతులో

1.5 మీటరు లోతులో పైపులైను ఏర్పాటు చేయనుండటంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు చేసుకొనే పరిస్థితి ఉంటుంది. నిజామాబాద్ జిల్లాలో 1,77,989 ఎకరాలు, జగిత్యాల జిల్లాలో 19,979 ఎకరాలు కలిపి 1,97,968 ఎకరాలకు 21వ ప్యాకేజీ కింద సాగు నీరు అందనుంది.



ఎందుకిలా వచ్చిందంటే..

వాస్తవానికి మొదట్లో కాల్వ ద్వారానే నీటిని తరలించాలని నమూనాలు రూపొందించారు. ● కాల్వ తవ్వకానికి సుమారు 5 వేల ఎకరాలకు పైగా భూమి అవసరం. ● సారవంతమైన భూములు ఇచ్చేందుకు రైతులు అంగీకరించక పోవడం, భూసేకరణకు భారీ మొత్తంలో నిధులు కేటాయించాల్సి ఉంటుంది. ● నేపథ్యంలో ప్రభుత్వం పైపులైను నిర్మాణానికి మొగ్గుచూపింది.

స్వరూపం	వ్యాసార్థం(మీటర్లు)	మెట్‌పల్లి వరకు(కి.మీ.)	సిరికొండ(కి.మీ.)
ప్రధాన పైపులైను (ప్రధాన కాల్వ)	1–3	90	45
ఉప పైపులైను (డిస్ట్రిబ్యూటరీ)	0.35–0.9	157	115
చిన్న పైపులైను (పిల్ల కాల్వ)	0.03–0.05	3150	2340



పట్టాలపై బతుకులు 11లో

బోధన్ పట్టణంలో రాకాసిపేట్, గంజ్‌రోడ్డు, వెంకటేశ్వరకాలనీ, స్టేషన్ ఏరియా కాలనీలు రైలు పట్టాల పక్కనే ఉన్నాయి. రాకాసిపేట్ మురుగువాడల ప్రజలు బహిర్భూమికి పట్టాలపైకే వస్తుంటారు. కబ్జాకు గురయ్యే ప్రమాదముందని రాకాసిపేట్, శక్కర్‌నగర్ వద్ద కొంత మేర ప్రహరీ నిర్మించారు. కానీ, పట్టాలపైకి వెళ్లడాన్ని నిరోధించేందుకు చర్యలు తీసుకోలేదు. వెంకటేశ్వర కాలనీ వద్ద రెండు సార్లు పట్టాలు దెబ్బతిన్న విషయాన్ని స్థానికులే సమాచారం అందించి ప్రమాదాన్ని నివారించారు. ఇక్కడ పిల్లలు పట్టాలపైనే ఆడుకుంటారు.

మంచిప్పలో నిర్మించ తలపెట్టిన రిజర్వాయర్‌కు సంబంధించి మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. నిజామాబాద్‌లో రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అధ్యక్షతన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. (16లో)





‘ఆట’ ఆకట్టుకుంది

భాజపా యువమోర్చా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఖేలో భారత్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, భారతీయ జనతా యువమోర్చా నగర అధ్యక్షుడు రోషన్ తదితరులు పాల్గొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ప్రతికూల పరిస్థితుల్లో పంటలు

☛ పురుగు, తెగుళ్ల ఉద్ధృతి

☛ ఆందోళనలో జిల్లా అన్నదాతలు

జిల్లాలో అతిభారీ వర్షాలు పడ్డాయన్న ఆనందంలో ఉన్న రైతన్నలకు పంటల్లో చీడపీడలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. వాస్తవానికి భారీ వర్షాలకు పురుగు ఉద్ధృతి తగ్గుతుందని భావించిన నేపథ్యంలో వాతావరణంలో ఏర్పడిన ప్రతికూల పరిస్థితులు రైతన్న వెన్ను విరుస్తున్నాయి. జిల్లాలో అత్యధికంగా సాగు చేసిన వరి, సోయాబీన్, పసుపు పంటలు విపరీతంగా దెబ్బతింటున్నాయి. సంబంధిత అధికారుల సలహాలు, సూచనలు సకాలంలో అందడం లేదని రైతన్నలు వాపోతున్నారు. ఏ మందులు వాడాలో



తెలియని దిక్కుతోచని స్థితిలో పురుగు మందుల దుకాణాల వెంట పరుగులు తీస్తున్నారు. జిల్లాలోని పలుప్రాంతాల్లో పంటలకు ఆశించిన చీడపీడల నివారణకు ఏరువాక విశ్రాంత శాస్త్రవేత్త కిషన్‌రెడ్డి 'న్యూస్‌టుడే'కు ఈ కింది సూచనలిచ్చారు.

- న్యూస్‌టుడే, నిజామాబాద్ వ్యవసాయం

వరిలో పాముపొడ తెగులు



జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 1,79,703 ఎకరాల్లో వరి పంటలేశారు. అయితే ముందుగా నాటిన సన్నరకాల్లో అగ్గి తెగులు బెడద ఎక్కువైంది. దీనికి తోడు మరికొన్ని ప్రాంతాల్లో పాముపొడ తెగులు వ్యాప్తి చెందుతోంది. విత్తనశుద్ధి పాటించకపోవడం, సమయానుగుణంగా సస్యరక్షణ చర్యలు చేపట్టకపోవడంతో అగ్గి తెగులు వేలాది ఎకరాల్లో పంటను చిన్నాభిన్నం చేస్తోంది. గత నాలుగురోజులుగా వాతావరణంలో ఏర్పడిన మార్పులు ఈ తెగులు ఉద్ధృతికి దోహదపడ్డాయని భావిస్తున్నారు. దీనిని అరికట్టడానికి నత్రజని వినియోగానికి కాస్త విరామం ఇచ్చి ఎకరాకు 120 గ్రాముల ట్రైసైక్లోజోల్ పిచికారీ చేస్తే నివారణ సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు.

పసుపులో దుంపకుళ్లు, ముల్రాకు తెగులు

జిల్లాలో 32 వేల ఎకరాల్లో పసుపు పంట సాగు చేశారు. మూడు నెలలుగా మంచి యాజమాన్య పద్ధతులతో ఏపుగా పెరుగుతున్న పంటకు గత మూడురోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో దుంపకుళ్లు, ముల్రాకు తెగులు ప్రభావం ఎక్కువైంది. చాలా ప్రాంతాల్లో లోతట్టు ఉన్న దగ్గర నీరు నిల్వ జరిగి పంటకు విపరీతంగా తెగుళ్లు వ్యాపించాయి. అధిక మొత్తంలో ఉన్న ముల్రాకు తెగులు నివారణకు ఎకరాకు 200 గ్రాముల థయోఫానేట్ మిథైల్ లేదా ప్రొఫినోకొనజోల్ మందులు గమ్ (జిగురు)తో కలిపి పిచికారీ చేస్తే ఫలితముంటుంది.



సోయాబీన్ పురుగు ఉద్ధృతి

జిల్లావ్యాప్తంగా 1,03,686 ఎకరాల్లో సాగు చేసిన సోయాబీన్ పంట ప్రస్తుతం పూత దశలో ఉంది. వాతావరణం అనుకూలంగా ఉండడంతో పంట ఏపుగా పెరిగింది. అత్యంత కీలక దశలో ఇప్పుడు పురుగు ఉద్ధతి ప్రభావమో, లేక ఎలుకల ప్రభావమో.. కాయలను విపరీతంగా తొలచివేస్తోంది. దీంతో గణనీయంగా దిగుబడులు తగ్గుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒక్కో మొక్కలో సగం వరకు కాయ తొలచివేయడంతో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, తన పరిసర ప్రాంతాల్లో కూడా సోయాబీన్ పంట ఇదేరకంగా దెబ్బతింటోందని కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన బొనగిరి భాస్కర్ అనే రైతు వాపోయారు. దీని నివారణకు ఎకరాకు 400-500 మిల్లీగ్రాముల ప్రొఫినోఫాస్ మందును సైపర్‌మెత్రిన్‌ను కలిపి సాయంత్రం ఆరు గంటల తర్వాత పంటపై పిచికారీ చేయాలి. లేదంటే మార్కెట్‌లో లభించే రోబాన్ కేకులు ఆరు, ఐదు కిలోల తవుడు, అరలీటరు మోనోక్రోటోఫాస్, అరకిలో బెల్లం కలిపి చిన్న చిన్న ఉండలుగా చేసి పంటలో చల్లితో ఫలితముండవచ్చని విశ్రాంత శాస్త్రవేత్త కిషన్‌రెడ్డి వివరించారు.





ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏసియన్)

స్క్రీన్1: ఆనందోబ్రహ్మ 11.00, 7.30, నేనే రాజు నేనే మంత్రి 1.30, 10.15(రాత్రి) జయ జానకి నాయక 4.30

స్క్రీన్2: జయ జానకి నాయక 10.40, 7.20 ఆనందోబ్రహ్మ 1.25, ఫిదా 4.20, టాయిలెట్-ఎక్ ప్రేమ్‌కథ(హింది) 10.20(రాత్రి)

స్క్రీన్3: నేనే రాజు నేనే మంత్రి 10.40, 7.15, లై 1.30, 10,10 (రాత్రి), పార్టిషన్ 1947(హింది) 4.20

నటరాజ్ (ఏసియన్ ముక్తా) – నేనే రాజు నేనే మంత్రి 11:15, 2:15 6:15, 9:15(రాత్రి)

విజయ్ – ఫిదా 11:15, 2:15 6:15, 9:15(రాత్రి)

లలితామహల్ – జయ జానకి నాయక 11:15, 2:15, 6:15, 9:15(రాత్రి)

అశోక్ – లై 11:15, 2:15, 6:15, 9:15(రాత్రి)

దేవి - గౌతమ్‌నంద 11:15: 2:15, 6:15, 9:15(రాత్రి)

శ్రీదేవి – ఆనందోబ్రహ్మ 11:15, 2:15, 6:15, 9:15(రాత్రి)

న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నిజామాబాద్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని దుబ్బ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తర మండల శాఖ ఆధ్వర్యంలో సామూహిక సెలవులకు సంబంధించి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించే సామూహిక సెలవులకు టీపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఆ రోజున జిల్లా స్థాయిలో తలపెట్టిన ధర్నాకు ఉపాధ్యాయులందరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు లింబగిరిస్వామి, భిక్షపతి, లింబయ్య, సూరజ్, రాజేశ్వర్, ఆనంద్ రావ్, శోభ, కవిత, లలిత, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గోడప్రతులను ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

దూస్‌గాం(డిచ్‌పల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: డిచ్‌పల్లి మండలం దూస్‌గాం గ్రామానికి చెందిన రాయ గంగారాం(62) అనే రైతు అప్పుల బాధతో తన పొలం లోనే చెట్టుకు ఊరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. గంగారాంకు మూడెకరాల పొలం ఉంది. భూగర్భ జలాలు పూర్తిగా పడిపోవడంతో గతేడాది పంట వేయలేదు. ఈ ఏడాదైనా సాగు చేద్దామని రూ.7 లక్షలు ఖర్చు పెట్టి ఇటీవల రెండు బోర్లు వేయగా చుక్కనీరు పడలేదు. అప్పులు కావడంతో మనస్తాపం చెందిన గంగారాం మంగళవారం ఉదయం తన పొలంలో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు, కుమార్తె ఉన్నారు. అందరితో కలిసిమెలిసి ఉండే గంగారాం ఆత్మహత్యతో దూస్‌గాం గ్రామంలో విషాదం అలుముకుంది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని డిపో-1 ఎదుట సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి అబ్బయ్య మాట్లాడుతూ.. ఆర్టీసీలో పే స్కేలును వెంటనే అమలు చేయాలని, ప్రైవేటీకరణ రద్దు చేయాలని, ప్రైవేట్ అద్దె బస్సులను సైతం వెంటనే నిలిపి వేయాలని డిమాండు చేశారు. పొరుగు సేవల విధానాన్ని ఎత్తివేసి పూర్తిస్థాయి ఉద్యోగులను నియమించాలని కోరారు. మహిళా కండక్టర్ల సమస్యలు పరిష్కరించి కార్మికుల అవసరం నిమిత్తం నెలకు 3 రోజుల పాటు సెలవు పెట్టే అవకాశం ఇవ్వాలని కోరారు. వజ్ర బస్సు డ్యూటీలను లింక్ డ్యూటీలుగా మార్చాలని కోరారు. దీక్షలో కూర్చున్న వారిలో సుధాకర్, లిబాద్రి, నారాయణ, పాండురంగం, వర్మ, నాందేవ్, సాయిలు, శంకర్, కిషన్, సింగ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజియన్ అధ్యక్షుడు జి.వి. చారి, సాయిలు, రాజేందర్, సాయిప్రసాద్, సత్తయ్య, రావు, తదితరులు పాల్గొన్నారు.



నిరహార దీక్ష చేస్తున్న యూనియన్ నాయకులు

ఉద్యోగావకాశాలు
APPOINTMENTS

VICTORY HIGH SCHOOL
(LKG TO X CLASS ENGLISH MEDIUM)
CHANDUR, VARNI (MANDAL), NIZAMABAD (DIST.)

WANTED TEACHERS

Trained, Talented First Class Graduates / Post Graduates to Teach **Physical Science and Social Studies** for Classes VIII to X.

✶ Salary Rs. **20,000** Per Month.
✶ Interested Candidates can attend interview on **24.08.2017.**

- CORRESPONDENT

బ్యాంకు ఉద్యోగుల ధర్నా

నాందేడ్, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ ఫోరం యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం బ్యాంకు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. బ్యాంకులను ప్రైవేటీకరణ చేయరాదని, దేశంలో 80శాతం బ్యాంకులు అవసరమున్నాయన్నారు. బ్యాంకులను ప్రైవేట్ పరం చేస్తే వాటిపై ఉన్న నమ్మకాన్ని కోల్పోతారని పేర్కొన్నారు. బ్యాంకుల్లో రూ. 72 లక్షల కోట్ల పెట్టుబడులు ఉన్నాయని, ప్రైవేట్ పరం అయితే వ్యక్తుల అధీనంలోకి వెళ్లిపోతాయన్నారు. ఈ పెట్టుబడులు దేశాభివృద్ధికి ఖర్చు చేయవచ్చని తెలిపారు. ప్రైవేటీకరణ చేస్తే అనేక బ్యాంకులు మూతపడుతాయని, గ్రామీణ ప్రాంత వాసులకు బ్యాంకింగ్ సౌకర్యాలు అందకుండా పోతాయన్నారు. దేశంలో రూ.8 లక్షల కోట్లు అప్పులు తీసుకున్నవారు చెల్లించడం లేదని, రిజర్వుబ్యాంకు తెలిపిన ప్రకారం 10 పెద్ద వ్యాపారస్తులు అప్పు చెల్లించడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి అయ్యర్, సురేంద్ర పవార్, సయ్యద్ సలీం పాల్గొన్నారు.



యునైటేడ్ ఫోరం ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది ఆందోళన

రైతు బలవన్మరణం

నాందేడ్, న్యూస్‌టుడే: నాయగాం తాలూకా ఆలుబడ్‌గాం గ్రామంలో మంగళవారం అప్పుల బాధతో రైతు గంగాధర్ పవార్(58) బలవన్మరణం పొందారు. పోలీసులు కథనం ప్రకారం...ఆలుబడ్‌గాం గ్రామంలో సదరు రైతు తన రెండెకరాల పొలం సాగు కోసం మహారాష్ట్ర గ్రామీణ బ్యాంకు నుంచి రూ.81వేల రుణం తీసుకున్నారు. గత మూడేళ్ల నుంచి ఆశించినంతగా పంట చేతికి రాక అప్పులు తీర్చేందుకు మరో మార్గం కనిపించలేదు. సోమవారం పొలాల అమావాస్య సందర్భంగా ఎద్దులను అలంకరించి తర్వాత ఇంట్లోకి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే నాందేడ్‌లో శ్రీశంకర్ రావు చవాన్ ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు కుటుంబసభ్యుల సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



మత సామరస్యంతో మెలగాలి

నాందేడ్, న్యూస్‌టుడే: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, బక్రీద్ వంటి పండగలను అందరు మత సామరస్యంగా నిర్వహించుకోవాలని ఏఎస్పీ సందీప్ సోన్‌టక్కే, డీఎస్పీ విశాల్ కాంబే తెలిపారు. మంగళవారం కొండల్‌వాడి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ధార్మిక కార్యక్రమాలు, ఉత్సవాల్లో అన్ని ధర్మాలకు చెందిన వారు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకోవాలని సూచించారు.

ప్రజాప్రతినిధులపై కేసులు

నాందేడ్: మరుగుదొడ్లు నిర్మించుకోని ప్రజాప్రతినిధులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి కేసు నమోదు చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ మిషన్ కింద జిల్లాలో ఆరుబయట బహిర్భూమి నివారణలో భాగంగా కొందరు ప్రతినిధులు మరుగుదొడ్లు నిర్మించుకోకపోవడంపై చర్యలకు సిద్ధమయ్యారు. జిల్లా పరిషత్ అధికారులు పంపించిన నివేదికల ప్రకారం ప్రభుత్వం సంబంధిత ప్రతినిధులపై కేసులు నమోదు చేయాలని ఔరంగాబాద్ విభాగీయ కమిషనర్ ఆదేశాలు జారీచేశారు.

నష్టపరిహారం కోసం బైఠాయింపు

నాందేడ్: మొన్న కురిసిన భారీ వర్షాలకు ఇంట్లోకి నీరుచేరి ఆర్థికంగా నష్టం పోయిన వారికి పరిహారం అందజేయాలని మహిళా భాజపా మోర్చా అధ్యక్షురాలు మహాదేవి మట్‌పతి ఆధ్వర్యంలో మంగళవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. నగరంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు ప్రవేశించడంతో ఆహార పదార్థాలతోపాటు ఇతర సామగ్రి పూర్తిగా తడిపోయి నష్టం వాటిల్లిందన్నారు. అనంతరం నగర మేయర్ శైలజా స్వామి, కమిషనర్ గణేశ్ దేశ్‌ముఖ్‌కు వినతిపత్రం అందజేశారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

త్వరలో జానపద అకాడమీ ఏర్పాటు

● భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ

నిజామాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: అపురూప జానపద కళారూపాల విశిష్టతను భావితరాలకు అందించడం, పరిరక్షించడంతో పాటు విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు, కార్యాశాలలు, గ్రంథాలను రూపొందించేందుకు త్వరలో జానపద అకాడమిని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ పేర్కొన్నారు. ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా పౌరసంబంధాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో జానపద జాతరను ఘనంగా నిర్వహించారు. మొదట జిల్లా కేంద్రం ప్రగతిభవన్ వద్ద జానపద కళాకారుల ఊరేగింపును ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. కళాకారులను అభినందించారు. కళాకారుల ఊరేగింపు తిలక్‌గార్డెన్, రాష్ట్రపతిరోడ్, ఖలీల్‌వాడి మీదుగా రాజీవ్‌గాంధీ అడిటోరియం వరకు కొనసాగింది. అడిటోరియంలో జరిగిన జాతర వేడుకల్లో ముఖ్యఅతిథిగా హరికృష్ణ పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. తెలంగాణ జానపద కళల ఖజానా అని, తాము జానపద కళాకారుల సంక్షేమం కోసం కృషిచేస్తున్నామన్నారు. గుర్తింపు కార్డుల కోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను రూపొందించామన్నారు. నేరుగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. నెలరోజుల్లోనే 7200 మంది జానపద కళాకారులు నమోదు చేసుకున్నారన్నారు. అరుదైన చిందు యక్షగానకళాకారిణి చిందుల ఎల్లమ్మ పుట్టిన నేల ఇందూరు నుంచే మూడేళ్లుగా జానపద జాతరను మొదలు పెడుతున్నామన్నారు. ఈసారి 31 జిల్లాల్లో ఈ జాతర కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో చెంచు లింగం, రెడ్డి రాజయ్య, చౌకె లింగం, చిందు శ్యాం, రాములు తదితరులు పాల్గొన్నారు.


జానపద జాతర ఊరేగింపును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఇంచార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, తదితరులు

అలరించిన జాతర

సోమవారం రాత్రి రాజీవ్‌గాంధీ అడిటోరియంలో జరిగిన జానపద జాతరలో చిందు యక్షగానం కళాకారుల అభినయంతో పాటు ఆహార్యం ఆకట్టుకుంది. బుర్రకథ, కోలాటం, పాండవులు, పల్లెసుద్దులు, డప్పు నృత్యం ఆద్యంతం ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక సారథి కళాకారుల పల్లె పాటలు, తెలంగాణ గీతాలు, బృందనృత్యాలు అలరించాయి.


సమావేశంలో పాల్గొన్న నాయకులు

రాష్ట్ర మహాసభలో సమస్యలపై చర్చ

శివాజీనగర్, న్యూస్‌టుడే: వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర మహాసభలు ఈ నెల 27 నుంచి 29 వరకు సంగారెడ్డిలో నిర్వహించనున్నట్లు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షురాలు కవితారెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆత్మగౌరవం, హక్కుల సాధన లక్ష్యాలతో అనునిత్యం వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహించి విజయాలను సాధించిందన్నారు. దేశ వ్యాప్తంగా ఒకే పింఛన్ విధానం కోసం, విద్య, ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్ల సాధనకు ఉద్యమిస్తామన్నారు. ఈ నెల 27న సంగారెడ్డి పట్టణంలో వేలాది మంది వికలాంగులతో ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందన్నారు. సభకు అధిక సంఖ్యలో దివ్యాంగులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేదిక కార్యదర్శి జాన్, సభ్యులు సవిత, నవీన్‌కుమార్, రాములు, బాను, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక సంస్కరణలు నిలిపివేయాలి

ఖలీల్‌వాడి, న్యూస్‌టుడే: బ్యాంకింగ్ వ్యవస్థలో తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక సంస్కరణలు వెంటనే ప్రభుత్వం నిలిపివేయాలని యూనైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ నాయకులు డిమాండు చేశారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ల ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఒక్క రోజు సమ్మె చేశారు. ఈ సమ్మె ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రైవేట్ పరం చేయాలనే దిశగా తీసుకుంటున్న విధాన పరమైన నిర్ణయాలకు వ్యతిరేకంగా బ్యాంకింగ్ రంగంలో పని చేస్తున్న ఉద్యోగులు, అధికారులు సమ్మె చేపట్టారన్నారు. బ్యాంకుల్లో అధికంగా వసూలు చేస్తున్న అనవసర ఛార్జీలు వెంటనే నిలిపివేయాలని డిమాండు చేశారు. అలాగే రుణ ఎగవేతదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లును వెంటనే రద్దు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో క్యాడర్ వారీగా ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని చెప్పారు. బ్యాంకు బోర్డుల్లో ఉద్యోగ డైరెక్టర్లను నియమించి, బ్యాంకింగ్ పరిశ్రమల్లో కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండు చేశారు. ఈ సమ్మెలో ఐఏటీయూసీ జిల్లా అధ్యక్షుడు బోసు బాబు, ఎస్‌బీఐ కార్యదర్శి రమేష్, శ్రీనివాస్, బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.


సమ్మెలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

శరవేగంగా రైతు సమగ్ర సర్వే ఆన్‌లైన్

■ ఇప్పటికీ 66 శాతం పూర్తి ■ రాష్ట్రంలో 5వ స్థానం

నిజామాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో రైతు సమగ్ర సర్వే ఆన్‌లైన్ శరవేగంగా పూర్తవుతోంది. గతనెలలో ఊరూరా రైతువారీగా చేసిన నివేదికను సిబ్బంది ట్యాబ్‌ల ద్వారా అంతర్జాలంకు అనుసంధానం చేస్తున్నారు. రాష్ట్రంలో మన జిల్లా 66 శాతం పూర్తి చేసి ఐదవ స్థానంలో కొనసాగుతోంది. మరో వారం రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి వాజిద్‌హుస్సేన్ వెల్లడించారు. జిల్లాలోని 27 మండలాల్లో ఆరు డివిజన్లకు సంబంధించి 103 క్లస్టర్లలో 439 గ్రామాల్లో సమగ్ర సర్వే నిర్వహించారు. మొత్తం 4,49,437 ఎకరాలకు సంబంధించి 1-బీ ప్రకారం 2,40,923 మంది రైతులను సర్వే చేయవలసి ఉంది. అందులో 1,92,696 మంది రైతులకు సంబంధించి మాత్రమే సర్వే పూర్తయింది. వీరందరిని గ్రామాల వారీగా సర్వేనంబరుతో సహా ఎంత భూమి ఉన్నదనేది 15 అంశాలతో కూడిన సర్వే నివేదికను ఆన్‌లైన్‌లో క్రోడీకరిస్తున్నారు. ఇప్పటివరకు 1,29,038 మంది రైతుల వివరాలను నమోదు చేయడం జరిగింది. అంటే 66.96 శాతం పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. రికార్డుల ప్రకారం వచ్చే ఖరీఫ్ నుంచి ప్రతి ఎకరానికి రూ. 4 వేల చొప్పున ప్రభుత్వం ప్రోత్సాహకం అందించనుందని తెలిపారు. రెండు పంటలకు సంబంధించి ఎకరానికి రూ. 8 వరకు అందుతుందని పేర్కొన్నారు. ఇందులో పెద్ద, చిన్న అనే తేడా లేకుండా రైతులందరికి సాయం చేసే దిశగా అంచనాలు తయారుచేస్తున్నట్లు వ్యవసాయశాఖ వెల్లడించింది. మిగిలిపోయిన రైతుల వివరాలను కూడా ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా తీసుకుంటామన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్

సెప్టెంబర్ 1ని విద్రోహదినంగా పాటించాలి

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ప్రభుత్వానికి కళ్ళు తెరిపించే విధంగా సెప్టెంబర్ 1ని విద్రోహదినంగా పాటించి, ఉపాధ్యాయులు సామూహికంగా సెలవు పెట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇప్పకాయల సుదర్శన్, రామకృష్ణారెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని తపస్ కార్యాలయంలో జిల్లా కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2004లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టారని, దీనిని రద్దు చేసి పాత విధానాన్నే అమలు చేయాలని కోరారు. అలాగే ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల డీఎస్‌సీ ముట్టడి కార్యక్రమంలో అరెస్టు చేసిన ఉపాధ్యాయులను బేషరతుగా విడుల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాఘవేందర్ రావ్, కీర్తికుమార్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు హోటళ్లపై అధికారుల దాడులు

నిజామాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: నిజామాబాద్ నగరంలోని రెండు హోటళ్లపై మంగళవారం అధికారులు దాడులు నిర్వహించారు. గాంధీచౌక్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో టాస్క్‌ఫోర్స్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాలను శాంపిళ్ల నిమిత్తం సేకరించారు. ఎన్టీఆర్ చౌరస్తాలోను మరో హోటల్‌లో తనిఖీలు నిర్వహించి ఆహార పదార్థాల శాంపిళ్లు సేకరించి ప్రయోగశాలకు పంపారు. నివేదికల అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.


ఓ హోటల్‌లో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న అధికారులు


జెండాజాతర జెండాకు మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో జెండా బాలాజీ జాతర

నిజామాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని జెండాబాలాజీ స్వామివారి జాతర బ్రహ్మోత్సవాలను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వంశపారంపర్య అర్చకులు అజయ్ సంగ్వాయి ఇంటి నుంచి జెండా బాలాజీ జెండాను మేళతాళాలతో ఊరేగించారు. జెండా నగరంలోని పలు వీథుల్లో భక్తుల వద్దకే వెళ్లి పూజలందుకుంది. రాత్రి పొద్దుపోయిన తర్వాత ఆలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజచారి, నారాయణరావు(నాని),లింబారెడ్డి, ముత్యాల చిన్నగంగారాం, గంగామణి, నరేందర్‌గౌడ్, అరవింద్, గోవింద్, సాయిలు, ప్రవీణ్‌కుమార్, సతీష్‌కుమార్, రాజేశ్, సంతోష్‌కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రానికి అనుగుణంగా ఉత్సవాలు జరపాలి

నిజామాబాద్ సిటీ, న్యూస్‌టుడే: పర్యావరణాన్ని దెబ్బతియకుండా, శాస్త్రానికి అనుగుణంగా వినాయక ఉత్సవాలను జరుపాలని ప్రచారం చేస్తూ మంగళవారం హిందూ జన జాగృతి సమితి నగరంలో ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీ శివాజీనగర్ చౌరస్తా మీదుగా పెద్దబజార్, గోల్ హన్మాన్, వీక్లీమార్కెట్, పాత ఎల్ఐసీ చౌరస్తా మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. సహజ రంగులతో మట్టితో తయారు చేసి వినాయకుల విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని సమితి సభ్యులు తెలిపారు. మండపాల వద్ద సినిమా పాటలు పెట్టకుండా భక్తి పాటలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో సమిత ప్రతినిధులు తుకారం, సత్యనారాయణ, గంగాదాస్, శ్రీనివాస్, పద్మ, లావణ్య, రజిత, రామకృష్ణ, కిషన్, శ్రీహరి పాల్గొన్నారు.



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ జనజాగృతి సమితి సభ్యులు



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

బోధన్

తపాలా ఉద్యోగుల ధర్నా

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్ పట్టణంలోని తపాలా కార్యాలయంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె కొనసాగుతోంది. ఉద్యోగులు మంగళవారం సమ్మెలో భాగంగా కార్యాలయం ఎదుట సమ్మె శిబిరంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఉద్యోగుల సంఘం నాయకులు రహమత్ హుస్సేన్, శంకర్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు చింపేశారని ఫిర్యాదు

ఎడపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో మూడు చోట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సోమవారం రాత్రి కొందరు ఉద్దేశపూర్వకంగా చింపివేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మండలాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్ మాట్లాడుతూ పోలీసుస్టేషన్ ఎదురుగానే తమ పార్టీ ఫ్లెక్సీలను చింపేశారని, సీసీ కెమెరాల్లో వారి వివరాలు తెలుసుకుని చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు.

శివారు కాలనీల్లో సమస్యల తిష్ఠ

☛ ఆదాయాన్నిస్తున్నా చిన్నచూపు ☛ వినతులు చెత్తబుట్టపాలు

బోధన్ పట్టణంలోని శివారు కాలనీలపై పాలకులు చిన్నచూపు చూస్తున్నారు. కొత్తగా వెలుస్తున్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో సమస్యలు తిష్ఠ వేశాయి. ముఖ్యంగా పట్టణంలోని గౌడ్స్ కాలనీపై అధికారులు, పాలకులు అనుసరిస్తున్న తీరు ప్రజలను సమస్యలతో సహవాసం చేసేలా ఉంటోంది. బల్దియాకు కావాల్సిన ఆదాయాన్ని సమకూర్చిపెడుతున్న కాలనీపైనే వివక్ష చూపుతున్నారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాము చెల్లిస్తున్న పన్నుల్లో కొంత కేటాయించినా కనీస వసతులు అందుబాటులోకి వస్తాయని వాపోతున్నారు. **- బోధన్ పట్టణం, న్యూస్‌టుడే**

2002 ప్రాంతంలో పట్టణ శివారులోని 12 ఎకరాల స్థలంలో ఇళ్ల స్థలాలు చేసి విక్రయించారు. సుమారు 350 వరకు ఆవాస స్థలాలు ఉంటాయని ప్రాథమిక అంచనా. అయితే దశాబ్ద కాలంగా కాలనీ ఏర్పాటైనా స్తబ్దత నెలకొనడంతో కొత్త నిర్మాణాలు అంతంత మాత్రంగానే ఉండేవి. ఇటీవల పట్టణంలో ఖాళీ స్థలాలు నిండుకోవడం, ఖరీదు ఎక్కువవడంతో నిజామాబాద్ రోడ్డు వైపు దృష్టి సారించినా పట్టణానికి చాలా దూరంగా ఉందనే భావన ఉంది. ఈ నేపథ్యంలో కొత్తగా ఇంటి స్థలం కొనుగోలు చేయదలచిన వారి చూపు రాకాసిపేట్‌లోని బోధన్-బాన్సువాడ ప్రధాన రహదారికి పక్కనే ఉన్న గౌడ్స్ కాలనీపై పడింది. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువ మంది ఇక్కడ కాలనీపై ఆసక్తి కనబరిచారు. దాంతో రెండేళ్లుగా ఇక్కడ స్థలాల కొనుగోలు, నిర్మాణాల సంఖ్య పెరిగింది.



ఆవాసాల మధ్య నిలిచిన మురుగునీరు

లేఅవుట్ లేకపోవడంతో

రెండేళ్ల నుంచి నిర్మాణాల సంఖ్య పెరిగింది. అయితే లేఅవుట్ అనుమతి లేకుండా వెలసిన కాలనీలో ఇళ్ల నిర్మాణానికి యజమానులు అధిక రుసుములు భరిస్తున్నారు. ఎల్ఆర్ఎస్‌లో క్రమబద్ధీకరణ చేసుకున్నవి కొన్ని ఉంటే.. అది లేక అదనపు రుసుములు చెల్లిస్తున్నవి కొన్ని ఉంటున్నాయి. అలా ఒక్కో భవనం కనీసంగా రూ.50 వేల నుంచి రూ. లక్షకు పైగా అనుమతి రుసుములు చెల్లిస్తున్నారు. అలా ఇటీవల కాలంలో నిర్మించిన భవనాల ద్వారా బల్దియాకు కనీసంగా రూ.40 లక్షల వరకు ఆదాయం సమకూరి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. నెలకు కనీసంగా ఒక కొత్త భవన నిర్మాణం ప్రారంభమవుతోంది. అయితే బల్దియా అధికారులు తాము వెచ్చించిన సొమ్ములో కనీసం పది శాతం ఏటా ఖర్చు చేసినా కొన్ని మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు.

బల్దియాకు ఆదాయ వనరులు

పట్టణంలో దాదాపుగా ఖాళీ స్థలాలు లేవు. ఎవరో ఒకరి చేతిలో ఉన్నాయి. కొత్తగా ఇళ్లు నిర్మించుకోవాలనుకునే వారికి పట్టణంలో ధరలు, ఇతరత్రా సమస్యలున్నాయి. ఈ నేపథ్యంలో చవకగా లభించే ఇళ్ల స్థలాల కోసం శివారు కాలనీపై ఆధారపడుతున్నారు. కాలనీల ఏర్పాటులో నిబంధనలు పాటించకపోయినా ప్రజలు అటు వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో బల్దియాకు భూలావాదేవీల వల్ల స్టాంప్ డ్యూటీ ఆదాయంగా వస్తుంది. ఇక ఖాళీ స్థలాల రుసుము, ఇంటి నిర్మాణం కోసం అనుమతి తీసుకునే క్రమంలో ఎల్ఆర్ఎస్, అనుమతి రుసుము, అభివృద్ధి వంటి రుసుములు బల్దియాకు జమవుతాయి. అంటే శివారు కాలనీలే ప్రస్తుతం బల్దియాకు ప్రధాన ఆదాయ వనరులు. మౌలిక వసతులు లేకపోవడంతో కొత్త నిర్మాణాలపై జనం కాస్త వేచి చూసే ధోరణిలో ఉన్నారు. వసతులు కల్పిస్తే బల్దియాకు ఆదాయం సమకూరుతుంది.



గౌడ్స్ కాలనీలో చిత్తడిగా మారిన రోడ్లు

ఇవీ పరిష్కరించాల్సిన సమస్యలు...

☛ విస్తరిస్తున్న కాలనీలో ఆవాసాల సంఖ్యకు తగ్గట్టుగా విద్యుత్తు వాడకం పెరుగుతోంది. దీంతో లోవోల్టేజీ సమస్య ఉత్పన్నమవుతోంది. విద్యుత్తు నియంత్రిక, స్తంభాలు వేయించాల్సిన అవసరముంది. వీధి దీపాలు సైతం సరిగా లేవు.

☛ మంచినీటి పైప్‌లైన్ లేదు. ఇక్కడ మున్సిపల్ నీరందించడానికి కొత్త పైప్‌లైన్ వ్యవస్థ నిర్మించాల్సి ఉంది. అయితే మిషన్ భగీరథ ప్రణాళికలో కాలనీని చేరిస్తే ప్రయోజనం.

☛ మురుగునీటి పారుదల వ్యవస్థ లేదు. కాలనీలో ఎక్కువ మంది ఇంకుడు గుంతలతో వర్షపు, వ్యర్థ జలాలను భూమిలోకి ఇంకిస్తున్నారు. కానీ ఎగువ కాలనీ నుంచి వచ్చే వ్యర్థజలాలు, వర్షపు నీటికి మార్గం లేక ఆవాసాల్లో నిల్వ ఉంటోంది. అవసరమైన చోట డ్రైనేజీలు నిర్మించాలి.

☛ కాలనీ ఏర్పాటు సమయంలో వదిలేసిన మట్టి రహదారులు వర్షం పడితే కనీసం నడవడానికి సైతం కష్టంగా మారుతున్నాయి. కనీసం మెటల్ రోడ్డునైనా అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

పన్నులు చెల్లించినా ఫలితం లేదు



- విఠల్, స్థానికుడు

ప్రభుత్వ నిబంధనల మేరకు తాము ఇళ్ల నిర్మాణాలు చేపట్టాం. అందుకు తగ్గట్టుగానే బల్దియాకు రుసుములు చెల్లించాం. ఏటా ఆస్తి పన్ను చెల్లిస్తున్నాం. కానీ మౌలిక వసతులు కల్పించడం లేదు. ఆదాయాన్నిస్తున్న కాలనీలో ఏడాది కింత చొప్పున ప్రగతి పనులు చేపడితే ప్రయోజనకరంగా ఉంటుంది. కనీసం నడిచేందుకు దారి లేకపోతే ఎలా ఉండాలి.

ఆర్టీసీ కార్మికుల దీక్ష



దీక్షలో కూర్చున్న ఆర్టీసీ కార్మికులు

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్ ఆర్టీసీ డిపోలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఒకరోజు దీక్ష చేపట్టారు. డిపో ఎదుట నిర్వహించిన దీక్షలో కార్మికులు బైఠాయించి తమ నిరసన తెలిపారు. పని భారాన్ని తగ్గించడం, వేతన సవరణ, సౌకర్యాల కల్పన వంటి అంశాలపై ఈ ఆందోళన నిర్వహించారు. దీక్షలో యూనియన్ నాయకులు సతీష్, యాదు, బాలాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పట్టాలతో రుణాలు

జానకంపేట(ఎడపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని జానకంపేట గ్రామంలో భూములు లేకున్నా నకిలీ పట్టాపుస్తకాలతో కొందరు బ్యాంకు రుణాలు తీసుకున్న ఘటనపై తహసీల్దారు లత విచారణకు ఆదేశించారు. గ్రామంలోని సర్వే నంబరు 483లో 14.9 ఎకరాల భూమి ఉండగా, 21 ఎకరాల వరకు అదనంగా ఈ నెంబరుపై పట్టాలు ఇచ్చారు. ఈ పట్టాపుస్తకాలతో కొందరు బ్యాంకుల్లో, సహకార సంఘాల్లో పంట రుణాలు కూడా పొందారు. ఈ విషయమై తహసీల్దారుకు ఫిర్యాదు రావడంతో బుధవారం విచారణకు ఆదేశించారు. బాధ్యులందరిపై చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె



ధర్నా చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు బోధన్‌లో ఆయా బ్యాంకుల ఉద్యోగులు మంగళవారం సమ్మెలో పాల్గొన్నారు. విధులు బహిష్కరించిన ఉద్యోగులు బ్యాంకుల ఎదుట ధర్నా నిర్వహించారు. ర్యాలీ చేపట్టి చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఎస్బీఐ, సిండికేట్, ఆంధ్రా, దక్కన్ గ్రామీణ బ్యాంకుల ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణ రద్దు సహా కార్పొరేట్ రుణ బకాయిల వసూలుకు ప్రణాళిక, ఉద్యోగుల తగ్గింపు, బ్యాంకుల విలీన నిర్ణయం ఉపసంహరించుకోవాలన్న 17 రకాల డిమాండ్లపై సమ్మె చేపట్టారు. ఆయా బ్యాంకుల ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గులాబిరంగు పురుగును నివారించుకోవాలి

కొప్పర్గ, మావందిఖుర్దు(బోధన్ గ్రామీణం): రైతులు సాగు చేస్తున్న పత్తిపంటకు ప్రధానంగా ఆశించే గులాబి రంగు పురుగును నివారించేందుకు సత్వరంగా సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని బోధన్ మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం కొప్పర్గ, మావందిఖుర్దు శివారులో సాగవుతున్న పత్తిపంటను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు చేశారు. పత్తిలో ఈ పురుగు ఆశించకుండా ముందుస్తుగా వేపనూనె 2.మి.లీ ఒక లీటర్ నీటిలో కలిపి పంట పూర్తిగా తడిసే విధంగా పిచికారి చేసుకోవాలన్నారు. లింగాకర్షక బుట్టలు ఎకరానికి 8 చొప్పున అక్కడక్కడ పెడితే రెక్కల పురుగులను నివారించవచ్చన్నారు. ఆయన వెంట ఏఈవో సత్తార్, రైతులు ఉన్నారు.

వినియోగంలోకి శౌచాలయం యూనిట్

ఈనాడు కథనానికి స్పందన

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నవీపేట బాలుర ఉన్నత పాఠశాలలో 417 మంది విద్యార్థుల కోసం నిర్మించిన 5 యూనిట్ల శౌచాలయాల్లో ఒక్కటీ వినియోగంలో లేకపోవడంపై 'ఈనాడు' మినీలో గత నెల 19న 'ఉన్నవి పీకేసి.. లేని అవస్థలు తెచ్చారు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పాఠశాల పూర్వ విద్యార్థి, వ్యాపారవేత్త భవంతి దేవిదాస్ ఒక యూనిట్ శౌచాలయానికి రూ.10 వేలతో మరమ్మతులు చేయించారు. జన వికాస్ సేవా సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి తెడ్డు పోశెట్టి యూనిట్ వద్ద మినీట్యాంకు ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించారు. మంగళవారం వినియోగంలోకి తీసుకువచ్చిన మల, మూత్రశాలలను దాతతో పాటు తెరాస రాష్ట్ర నాయకుడు రాంకిషన్‌రావు, ఎంపీపీ రాజేంద్రకుమార్‌గౌడ్, నాయకులు సూరిబాబు, డాంగె శ్రీనివాస్ పరిశీలించారు. మరో యూనిట్‌కు స్థానిక మహోదయ క్లబ్ తరఫున మరమ్మతులు చేయించేందుకు కృషి చేస్తానని క్లబ్ అధ్యక్షుడు సాయారెడ్డి వెల్లడించారు. పాఠశాల తరఫున దాతలను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ అధ్యక్షుడు హరినామ్‌సింగ్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు గిరిరాజ్, నాయకులు పాల్గొన్నారు.



దాత భవంతి దేవిదాస్ మరమ్మతులు చేయించిన శౌచాలయం యూనిట్

చెరకు రవాణా ఛార్జీలకు అర్హులం కాదా..?

బోధన్, న్యూస్‌టుడే: బోధన్‌లోని నిజాంషుగర్స్ పరిధిలోని చెరకును 2015-16 సీజన్‌లో ఇతర పరిశ్రమలకు మళ్లించిన రైతులకు రవాణా ఛార్జీలు చెల్లించాలని మండలంలోని హున్సా రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు గ్రామంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పరిశ్రమపై నమ్మకంతో తాము చెరకు సాగు చేయగా ఉన్నట్లుండి లేఆఫ్ విధించి ఇక్కడి చెరకును ఇతర పరిశ్రమలకు మళ్లించే ఏర్పాట్లు సర్కారు చేసిందన్నారు. నిజాంసాగర్‌లోని మాగి కర్మాగారం యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నారన్నారు. అక్కడి పరిశ్రమ పరిధిలోని కాంట్రాక్టు (ఒప్పంద) చెరకును తోలుకున్న తరువాతే బోధన్‌లోని చెరకు తోలుకుంటామని వారు స్పష్టం చేశారన్నారు. అప్పటికే తీవ్ర కరవు పరిస్థితి ఎదుర్కొంటున్న రైతాంగం ఆందోళన చెందారన్నారు. చెరకు నరికే కూలీలు రావడంతో తాము మహారాష్ట్రలోని నాయ్‌గావ్ ప్రైవేటు పరిశ్రమకు తోలుకున్నామన్నారు. మాగి పరిశ్రమ ఎంత ధర చెల్లిస్తే తాము అంతే ఇస్తామని చెప్పడంతో రవాణా చేశామన్నారు. తీరా టన్నుకు రూ.400 తగ్గించి రూ.2,200 చేతిలో పెట్టి మోసం చేశారన్నారు. ఆ సంవత్సరం మాగి పరిశ్రమకు చెరకు తోలిన రైతులకు టన్నుకు రూ.180 చొప్పున పాలకులు వారం కిందట రవాణా ఖర్చుగా ఇచ్చారన్నారు. అందులో తమను చేర్చకపోవడం దారుణమన్నారు. హున్సా గ్రామం నుంచి సుమారు 15 వేల టన్నుల చెరకు మహారాష్ట్రకు సరఫరా చేశామన్నారు. నిజాం చక్కెర మిల్లును ఎవరు నిర్వహించినా తమకు అభ్యంతరం లేదన్నారు. ఎంపీటీసీ సభ్యుడు శంకర్, ఇర్వంత్ రావు, మాధవరావు, పల్లె గంగారాం, మందర్నా రవి, రమేష్, అశోక్, సాయిలు తదితరులు ఉన్నారు.



చెరకు రవాణా ఛార్జీలు డిమాండ్ చేస్తున్న రైతులు

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9959097634 9652885846
ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్‌నెంబర్లను సంప్రదించగలరు. 9000668953 8008550824 9100903973
ఈనాడు టోల్‌ఫ్రీ 1800-425-8888 ప్రతిరోజు ఉదయం 9 గం॥ నుండి సా॥ 5.30 వరకు మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

బోధన్

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ఫతేనగర్(నవీపేట గ్రామీణం), న్యూస్‌టుడే: నవీపేట మండలం ఫతేనగర్‌లో మంగళవారం బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. ఐసీడీఎస్ మండల పర్యవేక్షకురాలు రాధిక తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(17)ను అదే గ్రామానికి చెందిన యువకుడి(32)కి ఇచ్చి వివాహం చేస్తున్నారని సమాచారం అందటంతో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శివ, ఏఎస్సై ఖుద్దూస్‌తో కలిసి గ్రామానికి వెళ్లి అడ్డుకున్నారు. సదరు యువకుడికి ఇది వరకే పెళ్లై భార్య, పిల్లలున్నారని తెలిపారు. 1098 హెల్ప్‌లైన్‌కు స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు బాల్య వివాహాన్ని అడ్డుకోవడం గమనార్హం. బాలికతో పాటు కుటుంబసభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులకు
పదవీ విరమణ
సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా?
ప్రకటనల కోసం
ఈనాడు ఏజెంటు ను సంప్రదించండి
లేదా ఈ నెంబరుకు ఫోన్ చేయండి.
GST వర్తించును
Cell: 80085 35339



రాజ బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి

ఎరాజ్‌పల్లి(బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఎరాజ్‌పల్లిలో మంగళవారం రాజ బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతిని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. మాజీ ఎంపీపీ గిర్దావర్ గంగారెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సాయారెడ్డి, రెడ్డి సంఘ అధ్యక్షుడు చిన్న సాయిరెడ్డి, నర్సారెడ్డి, హన్మాండ్లు, కిషన్‌రెడ్డి, విఠల్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండలంలోని అన్ని గ్రామాల ప్రతినిధులు ఎడపల్లిలో రాజ బహద్దూర్ వెంకటరామారెడ్డి చిత్రపటానికి మాలలు వేసి నివాళ్లర్పించారు. ప్రతినిధులు మల్కారెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, అనిల్‌రెడ్డి, గంగారెడ్డి, గంగాధర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు ఉన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పండ్లు పంపిణీ చేశారు.

తాడ్‌బిలోలి(రెంజల్): తాడ్‌బిలోలి గ్రామంలో జయంతి కార్యక్రమాన్ని రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. రెడ్డి సంక్షేమ వసతిగృహ నిర్మాణానికి రూ.10 కోట్లు నిధులు కేటాయించిన సీఎం కేసీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యేగేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, మహిపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ బుచ్చయ్య



ఎరాజ్‌పల్లిలో రాజ బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి నిర్వహిస్తున్న రెడ్లు



తాడ్‌బిలోలిలో..



ఎడపల్లిలో..

రూర్బన్ మిషన్ కింద ఎడపల్లి ఎంపిక

ఎడపల్లి: ప్రధాన మంత్రి రూర్బన్ మిషన్ కింద ఎడపల్లి మండలం ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం జడ్పీటీసీ సభ్యురాలు బిల్లా సరోజనమ్మ, ఎంపీపీ రజితలు తెలిపారు. కేంద్ర మంత్రి దత్తాత్రేయ, మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ కవిత, ఎమ్మెల్యే షకీల్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకంతో మండలానికి విరివిగా నిధులు వస్తాయన్నారు.

వ్యవసాయశాఖలో వీఆర్వోల విలీనం వద్దు

బోధన్: గ్రామ రెవెన్యూ అధికారులను(వీఆర్వో) వ్యవసాయశాఖలో విలీనం చేయాలన్న ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతూ మంగళవారం ధర్నా నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట డివిజన్‌లోని వీఆర్వోలు ఆందోళన చేసి సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు వినతి పత్రం అందించారు. రెవెన్యూ శాఖలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే తమను వ్యవసాయశాఖలో విలీనం చేస్తామని పాలకులు ప్రకటించడంతో ఆందోళన చెందుతున్నామన్నారు. యథావిధిగా రెవెన్యూలోనే కొనసాగించాలన్నారు. బోధన్, కోటగిరి తహసీల్దార్లు గంగాధర్, విఠల్, ఉప తహసీల్దార్ రాంబాబు వారికి సంఘీభావం తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. డివిజన్ సంఘం అధ్యక్షుడు సాగర్, కార్యదర్శి బాలయ్య, అల్లాఉద్దీన్, జయసాగర్ తదితరులు ఉన్నారు.

నవీపేట సమాచారం

తుంగిని(నవీపేట గ్రామీణం): తుంగిని గ్రామం నుంచి గోదావరి నది ఒడ్డున ఉన్న ప్రాచీన హనుమాన్ ఆలయం వరకు బీటీ రహదారి నిర్మించాలని పలువురు భక్తులు, గ్రామస్థులు కోరుతున్నారు.

అభంగపట్నం(నవీపేట గ్రామీణం): అభంగపట్నం పరిధిలోని స్టేషన్‌ఏరియాలో మరుగుదొడ్లు నిర్మించుకున్నా బిల్లులు చెల్లించడం లేదని పలువురు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

బినోల(నవీపేట గ్రామీణం): మండలంలోని బినోలతో పాటు పలు చెరువులను నీటిపారుదలశాఖ ఏఈ శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. చెరువుల్లో ఉన్న నీటి నిల్వ సామర్థ్యం వివరాలు ఈ మేరకు సేకరించామని ఆయన తెలిపారు.

మిట్టాపూర్(నవీపేట గ్రామీణం): మిట్టాపూర్‌లో నీటి ట్యాంకు వద్ద పలువురి జనావాసాల మధ్య వర్షం నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయని, నీటిని తొలగించే చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

జానపద దినోత్సవ వేడుకలు

బోధన్ పట్టణం: బోధన్ పట్టణంలోని సెయింట్ ఆంథోని పాఠశాలలో మంగళవారం అక్కినేని యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జానపద గేయాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పోటీల్లో స్వాతి, శ్రీహరి, అభిలాష్, సారిక, వంశీకృష్ణ, ఉదయ్‌చారి విజేతలుగా నిలిచారు. సంఘం అధ్యక్షుడు గంగాప్రసాదప్ప, కరస్పాండెంట్ వనిత, ప్రిన్సిపల్ మల్లేష్ పాల్గొన్నారు.



రహదారిపై గుంతలో చేపపిల్లలను వదులుతున్న కాంగ్రెస్ శ్రేణులు

రహదారిపై గుంతల్లో చేపలు వదిలి నిరసన

బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే: బోధన్- సాలూర అంతరాష్ట్ర ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతల్లో చేపపిల్లలను వదిలి కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం వినూత్నంగా నిరసన చేపట్టారు. ప్రధానంగా నాగన్‌పల్లి వద్ద ఏర్పడ్డ మోకాలు లోతు గుంత చెరువును తలపిస్తుండటంతో అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా స్పందించడం లేదని ఈ విధంగా నిరసన తెలిపారు. అంతరాష్ట్ర రహదారి 10కి.మీ. పరిధిలో వంద గుంతలతో అధ్వానంగా మారినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లె రమేష్ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని రహదారి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. బోధన్ పట్టణాధ్యక్షుడు గుణప్రసాద్, నాయకులు నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అశోక్, సాయిలు, నాగరాజు పాల్గొన్నారు.

ప్రత్యేక గ్రామ పంచాయతీ కోరుతూ బైఠాయింపు

ఎడపల్లి, న్యూస్‌టుడే: ఎడపల్లి మేజర్ గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉన్న దుబ్బాతండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం గ్రామస్థులు పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించారు. దుబ్బాతండాను పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు గతంలోనే అధికారులు నివేదిక పంపారు. ఇందుకు గ్రామ పంచాయతీ నుంచి తీర్మానం కావాల్సి ఉంది. ఈ మేరకు మంగళవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. కాగా ప్రధాన రహదారిపై ఉన్న సాటాపూర్ గేట్ కాలనీని దుబ్బాతండాలో కలిపేలా తీర్మానం చేయాలని పట్టుబట్టారు. ఇందుకు సర్పంచి శంకర్ నాయుడు, పాలకవర్గం అంగీకరించలేదు. దీంతో గ్రామస్థులు గ్రామ పంచాయతీ గేట్లకు తాళం వేసి బైఠాయించారు. ఎంపీడీవో రాజేశ్వర్, పోలీసులు వచ్చి నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.



గ్రామ పంచాయతీ ఎదుట బైఠాయించిన దుబ్బాతండా గ్రామస్థులు

పండగలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వినాయకచవితి, బక్రీద్ పండగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ బుచ్చయ్య సూచించారు. మండల కేంద్రంలోని రఘుపతిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పోలీసు, రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతికమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పండగల నేపథ్యంలో వచ్చే పుకార్లను నమ్మొద్దన్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సీఐ సూచించారు. శాంతియుతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఉపతహసీల్దారు రాజశేఖర్ కోరారు. కార్యక్రమంలో ఎస్సై రవీంద్రనాయక్, ఎంపీడీవో సాజిద్ అలీ, ర.భ. శాఖ ఏఈ దినేశ్, ట్రాన్స్‌కో ఏఈ ప్రసాద్ రావు, ఈవోపీర్డీ హరిసింగ్, పలువురు నాయకులు, మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

కందకుర్తి(రెంజల్), న్యూస్‌టుడే: నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ఐక్యతతో పోరాడుదామని సంఘం జిల్లా కార్యదర్శి నర్సయ్య పిలుపునిచ్చారు. మండలంలోని కందకుర్తి గ్రామంలో మంగళవారం నాయీబ్రాహ్మణుల సమావేశాన్ని మండలాధ్యక్షుడు నారాయణ అధ్యక్షతన నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. తమకు ప్రభుత్వ ప్రోత్సాహం కరవై సరైన ఉపాధి అవకాశాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. వృత్తి పరికరాలను రాయితీపై అందించాలని కోరారు. అనంతరం గ్రామ సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా విఠల్, అధ్యక్షుడిగా శేఖర్, కార్యదర్శిగా శివకుమార్, కోశాధికారిగా అశోక్, సంయుక్త కార్యదర్శిగా లాలయ్య, సభ్యులుగా గంగాప్రసాద్, అశోక్, పుండరికం, శంకర్, కిరణ్ ఎన్నికయ్యారు.

రుబెల్లా టీకాపై అనుమానాలు దురదృష్టకరం

బోధన్, న్యూస్‌టుడే: పిల్లల ఆరోగ్యాన్ని కాపాడే రుబెల్లా టీకాలపై అపోహలు విస్తరించడం బాధాకరమని జిల్లా వైద్య శాఖ అధికారి వెంకట్ అన్నారు. మంగళవారం ఆయన సబ్ కలెక్టర్ కార్యాలయంలో పట్టణంలోని ముస్లిం మత పెద్దలతో సమావేశమై మాట్లాడారు. టీకాలపై వదంతులను ఎవరూ నమ్మొద్దన్నారు. ముఖ్యంగా ఒక వర్గంలోని కుటుంబాల్లో ఆందోళన విస్తరించిందన్నారు. వైద్యశాఖ తరపున తాము పూర్తి హామీ ఇస్తున్నామని, ఎవరూ అనుమానాలు పెంచుకోవద్దన్నారు. సమాజానికి ఆరోగ్యకర పౌరులను అందించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. మత పెద్దలు ప్రజలకు టీకాలు వేయించుకోవాలని మసీదుల్లో ప్రకటన చేయాలన్నారు. సమావేశంలో పలువురు లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేశారు. సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ.. పరిశోధనలు, పరిశీలన తరువాతే ప్రభుత్వం టీకాలు వేయించడానికి సిద్ధపడిందన్నారు. అనుమానాలు పెట్టుకోవద్దని సూచించారు. తహసీల్దార్ గంగాధర్, పురసంఘం ఉపాధ్యక్షుడు హబీబ్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

బోధన్ పట్టణం: బోధన్ పట్టణంలోని బడుల్లో తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమం కొనసాగుతోంది. పట్టణంలోని లయోల పాఠశాలలో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆచన్‌పల్లి సహకారంతో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది విద్యార్థులకు టీకా వేశారు. బడిలోని మొత్తం 1200 మంది చిన్నారులకు టీకా వేయాల్సి ఉంది. పాఠశాల ప్రిన్సిపల్ సురేష్, క్లబ్ ప్రతినిధులు చక్రవర్తి, జయప్రకాష్, రమణారెడ్డి, ప్రకాష్, హరిబాబు, సత్యనారాయణ, మొయినుద్దీన్, ఆరోగ్య సిబ్బంది యాదమ్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఎంఆర్ టీకాలను వేశారు. మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేసి 345 మంది పిల్లలకు టీకాలు వేశారు. క్లబ్ అధ్యక్షుడు న్యావనంది గోపాల్, గంగారెడ్డి, మెర్సీ, కాశీనాథ్ పాల్గొన్నారు. అలాగే జానకంపేట, పోచారం, జైతాపూర్ గ్రామాల్లోనూ టీకాలు వేశారు.

కందకుర్తి(రెంజల్): తట్టు, రుబెల్లా వ్యాధి నివారణకు టీకాలు తప్పకుండా వేసుకోవాలని యునిసెఫ్ జిల్లా పరిశీలకురాలు సరోజారాణా బాలలకు పిలుపునిచ్చారు. ఈ నెల 18న కందకుర్తి గ్రామంలో నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని అక్కడి ఉర్దూ, మదర్సా పాఠశాలల్లో తిరస్కరించిన విషయమై ఆమె మంగళవారం గ్రామానికి సందర్శించి పిల్లలతో మాట్లాడారు. టీకా ఉపయోగాలను వివరించారు. తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఇక్కడి వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం బోర్గాం, తాడ్‌బిలోలి, మౌలాలితండాల్లో టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి మధుసూదన్, పర్యవేక్షకులు వెంకటరమణ, విజయ్‌కుమార్ ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వైద్యశాఖ అధికారి వెంకట్, పక్కన సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్



బాలలతో మాట్లాడుతున్న యునిసెఫ్ జిల్లా పరిశీలకురాలు సరోజారాణా

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ప్రేమ విఫలమై ఇంజినీరింగ్ విద్యార్థి బలవన్మరణం

నాగోలు, న్యూస్‌టుడే: ప్రేమ విఫలమై మనస్తాపం చెందిన ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎల్బీనగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై నర్సింహ కథనం ప్రకారం... నిజామాబాద్‌కు చెందిన సాయికిరణ్(20) ఎల్బీనగర్‌లోని మజీద్ గల్లీలో ఓ అద్దె ఇంట్లో స్నేహితులతో కలిసి ఉంటూ.. బండ్లగూడ జాగీర్ లోని మహావీర్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ 3వ ఏడాది చదువుతున్నాడు. కొంతకాలంగా ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. ఆమె అతడి ప్రేమను నిరాకరించడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంట వేళ స్నేహితులు నిద్రించిన అనంతరం భవనంపైనున్న రేకుల గది లోని సీలింగ్‌కు నైలాన్‌తాడుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం సాయికిరణ్ గదిలో లేకపోవడంతో స్నేహితులు భవనంపైకి వెళ్లిచూడగా గదిలో అతడు విగత జీవిగా కనిపించాడు. హిమాయత్‌నగర్‌లో ఉంటున్న అతడి సోదరుడికి సమాచారం అందివ్వడంతో ఆయన వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గదిలోని ఓ నోట్ పుస్తకం నిండా సాయికిరణ్ రాసుకున్న ప్రేమలేఖలను గుర్తించారు. ప్రేమ విఫలమవ్వడం తోనే అతడు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

పేపర్ ప్లేట్స్ టి కప్స్ గ్లాస్ మీ ఇంటి వద్దనే తయారు చేస్తూ ఆదనంగా సంపాదించండి మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌పోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్. పల్లవి పేపర్ ప్లేట్స్. Cell: 91214 16674.

FOR SALE

NZB కంఠేశ్వర్‌లో ఉన్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ఫర్నీచర్ మరియు అడ్డతో, మాస్టర్లు, క్లీనర్లతో సహా అమ్మబడును. సంప్రII. ✆: 8522002818, 9848971908.

EDUCATION

Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

DISTANCE EDUCATION

ఇంటర్/డిగ్రీ/ PG పూర్తి చేసుకోవచ్చు +2, HEC, CEC, MPC, BiPC, UG: BA, B.Com, B.Sc, PG: MA, M.Com, M.Sc, MBA (All) సంప్రII నేహా అకాడమి, కంఠేశ్వర్, NZB. ✆: 9948480490, 9396838176.

MARRIAGE SERVICES

అనంతలక్ష్మి మ్యారేజ్‌బ్యూరో మున్నూరుకాపు, రెడ్డి, పద్మశాలి, అవుసలి కులస్థులతో పాటు అన్ని కులాలకు పెళ్ళి సంబంధాలు చూడబడును. అంకం మురళీధర్, RR 'X' Road, NZB. ✆ : 9502034085.

వైశ్యవధూవరుల 8వ పరిచయ వేదిక 27.08.2017 డాక్టర్స్, ఇంజనీర్స్, వ్యాపారస్తులకు ఎలాంటి కమీషన్ లేకుండా ఒకే రిజిస్ట్రేషన్ ఫీజుతో ప్రతి నెల. సుమంగళి సేవా సంస్థ, నిజామాబాద్. 92469 13222.

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



REAL ESTATE

LAND FOR SALE

NZB నుండి 15 కి.మీ దూరంలో, మోపాల్ నుండి డిచ్‌పల్లి మండలం, దూస్‌గాం వెళ్లేదారిలో 8 ఎకరముల వ్యవసాయ భూమి (2 బోర్‌బావులతో) అమ్మబడును. ✆: 9440032009.

PROPERTY FOR SALE

బిల్డింగ్ ప్రాపర్టీ ఫర్ సెల్, నిజామాబాద్ పట్టణంలోని Hydరోడ్, కపిల హోటల్ ప్రక్కన గల SR మల్లయ్య కాంప్లెక్స్‌లో ఉన్న 313 గజాల కమర్షియల్ బిల్డింగ్ ప్రాపర్టీ అమ్మకానికి కలదు. ఆసక్తిగల వారు వెంటనే సంప్రII. సెల్: 9848256780, 9866423667.

JOBS

Wantded Male Compounders and Experienced OT Sisters can Preform normal delivery for Vaishnavi Hospital, NZB. Salary Depends upon, exp: 9010177747.

10th నుండి డిగ్రీ అర్హత గల యువకులకు ఉద్యోగ అవకాశం. వయస్సు 18 to 28 సంII, సంపాదన: 10 వేలు, ఫ్రీ హాస్టల్ కలదు. ✆ 76618 20432, 08462 - 237222.

చిన్నపిల్లల స్కూల్‌లో పనిచేయుటకు ఆయమ్మలు కావలెను. జీతం:- 4,500/-, బ్లోసమ్ స్కూల్, ప్రతిభ హాస్పిటల్ లైన్, ప్రగతినగర్, నిజామాబాద్. ✆: 8074081861.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

బోధన్ నందు త్వరలో ప్రారంభమవుచున్న కనుకదుర్గ చిట్‌ఫడ్‌లో ఏజంట్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సిబ్బంది కావలెను. సెల్ : 9100082906, 9000117224.

ఆస్కార్‌చిట్స్ ప్రై.లి. నిజామాబాద్ & ఆర్మూర్ బ్రాంచ్‌ల నందు పనిచేయుటకు Ass. బిజినెస్ మేనేజర్స్ మరియు కలెక్షన్ బాయ్స్ కావలెను. (Exp. పర్సన్స్) సంII ✆: 8466997514, 8466995877.

TS ఇండస్ట్రియల్‌లో జిల్లాలవారీగా ఉద్యోగాలు బిటెక్ (ME, EEE) డిప్లొమా ఐటి ఆల్ 10th, ఇంటర్, డిగ్రీ. వ: 30 లోపు, జీ: 10 to 15 వేలు, రూ+ భో. సౌకర్యం. అర్హత కల్గినవారు మీ పూర్తి అడ్రస్‌ను SMS మాత్రమే చేయగలరు. ✆ 98483 48684.

Hyd లో గల ప్రముఖ లిమిటెడ్ కంపెనీలకు హెల్పర్స్, ప్యాకర్స్, సూIIవైజర్స్, B.Sc కెమిస్ట్రీ, ITI ఆల్‌ట్రేడ్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 10,000/- to 16,000/- (రూం+మీల్స్ సౌకర్యం) ✆ 9705549598/ 9553632447

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ఇన్‌ఛార్జీలు, కావలెను. జీతం:16,000, OT కలదు. రూం+ భోజనం ఫ్రీ. Cell: 81253 05238.

మన జిల్లాలోని లిమిటెడ్ కంపెనీలకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ఇన్‌ఛార్జిస్ ITI వారు కావలెను. జీతం 16 వేలు, O.T. కలదు. రూము+ భోజనం ఫ్రీ. సెల్: 9618961130.

Hyd 5 Star Hotelsలో ఫిలింస్టార్స్ ఫుడ్ సర్వీస్‌కై క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వII 18-30, రూం+మీల్స్ ఫ్రీ. జీII 12,000- 14,500 ✆ 8885200700.

ప్రముఖ కంIIలో పనిచేయుటకు సూIIవైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ: 17 వేలు OTతో ఆపైన రూం+ భో ఫ్రీ. Q: 5th ఆపైన. 7097123055, 7097422984.

భార్గవి మెడికల్‌లో పనిచేయుటకు Boys కావలెను. అనుభవం ఉన్నవారికి & లోకల్ వారికి ప్రాధాన్యత. RTC బస్‌స్టాండ్ ఎదురుగా, NZB. ✆: 8341493542.

(TATA మజ్దా కార్) నడుపుటకు డ్రైవర్ కావలెను. మరియు హాస్టల్‌లో పనిచేయుటకు ఆయాలు కావలెను. ST థెరిస్సా హైస్కూల్, కంఠేశ్వర్, NZB. ✆: 9912924014.

H గంగారాంలో పర్మినెంట్‌గా పనిచేయుటకు హెల్పర్స్ (M/F) (లోకల్/నాన్‌లోకల్) కావలెను. ఆసక్తిగల అభ్యర్థులు వెంటనే తమ (ID ప్రూఫ్, ఫొటోతో సంప్రదించండి. బి.రాకేష్ - 7702931309, H. గంగారాం క్లాత్ మర్చంట్, R.P. రోడ్, NZB.

Cignattk Health Insuranceలో పనిచేయుటకు, అడ్వైజర్స్, సేల్స్ మేనేజర్స్ కావలెను. అయ్యప్పగుడి దగ్గర, కంఠేశ్వర్‌రోడ్, NZB. ✆: 9948694495.

FACULTY / TEACHERS

Wanted to teach Primary Social I to IV Classes and Physical Science for VIII to X Classes E/M Background Essential. ✆: 9618204050.

Wanted Teachers to teach Hindi and Biology (E/M) (VI to Xth Hindi), Con: Raoji Sangam High School, Namdevwada, NZB. ✆: 8341053930.

Qualified Teachers to teach English and Science for 1st - 5th Class E/M Contact: Vaasu High School, Venkateshwara Colony, Dubba, NZB. ✆: 9490815229, 9441585511.

To Book Your Classified Advertisements Please Call: ✆ 9959097634 8008709961 ★ GST వర్తించును.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

తెవివిలో అధ్యాపకుల ధర్నా

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ఏడో వేతన సంఘం సిఫార్సులు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు మంగళవారం ధర్నా చేపట్టారు. నల్ల బ్యాడ్జీలను ధరించి ఆర్ట్స్ కళాశాల నుంచి ర్యాలీగా వెళ్లి రిజిస్ట్రార్ విద్యావర్ధిణికి వినతిపత్రం ఇచ్చారు. వేతన సంఘం సిఫార్సులకు అనుగుణంగా యూజీసీ నియమించిన ఆచార్య వి.ఎస్ చౌహాన్ కమిటీ సూచించిన వేతనాలను అమలు చేయాలని విన్నవించారు. ప్రభుత్వం వెంటనే కమిటీ నివేదిక బయట పెట్టి కొత్త వేతనాలు అమలు చేయాలని, కొత్త కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అధ్యాపకులు డిమాండ్ చేశారు. సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపకులు ఆందోళన నిర్వహించాలని టూటా అధ్యక్షుడు ప్రవీణ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టూటా ప్రతినిధులు లక్ష్మణ చక్రవర్తి, సంపత్‌కుమార్, నందిని, అధ్యాపకులు కనకయ్య, అతర్ సుల్తానా, రాజారాం తదితరులు పాల్గొన్నారు.



రిజిస్ట్రార్ విద్యావర్ధిణికి వినతిపత్రం ఇస్తున్న సహాయ ఆచార్యులు



సహాయ ఆచార్యులకు సమన్యాయం కల్పించాలి

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): తెలంగాణ విశ్వవిద్యాలయంలోని వివిధ కళాశాలల గవర్నింగ్ బాడీలో సహాయ ఆచార్యులకు స్థానం కల్పించాలని మంగళవారం రిజిస్ట్రార్ విద్యావర్ధిణికి విన్నవించారు. కళాశాలల తనిఖీకి వెళ్లే యూనివర్సిటీ బృందాల్లో సహాయ ఆచార్యులకు అవకాశం కల్పించాలన్నారు. చాలా ఏళ్లుగా పనిచేస్తున్న తమకు తనిఖీ బృందాల్లో, గవర్నింగ్ బాడీలో ప్రాతినిధ్యం కల్పించి సమన్యాయం కల్పించాలని కోరారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లుగా ప్రైవేటు కళాశాలల అధ్యాపకులను, తమను పర్యవేక్షకులుగా పంపుతున్నారని.. కోడింగ్, పరీక్షల విధుల్లో ప్రాధాన్యమివ్వాలని సహాయ ఆచార్యులందరూ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం ఇచ్చారు.

23 నుంచి పీజీ రెండో విడత కౌన్సెలింగ్

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): పీజీ ప్రవేశాలకు ఉస్మానియా యూనివర్సిటీ ఈ నెల 23 నుంచి 28 వరకు రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తోందని తెలంగాణ విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి దశలో సీటు పొంది ఇంత వరకు జాయిన్ కాని విద్యార్థులు రెండో దశలో సీటు పొందిన వారు త్వరగా అడ్మిషన్ తీసుకోవాలన్నారు. చివరి దశ, స్పాట్ కౌన్సెలింగ్ ఉంటుంది కాబట్టి విద్యార్థులందరూ విధిగా అడ్మిషన్ తీసుకోవాలని, లేని పక్షంలో సీటు రద్దవుతుందని ఆయన పేర్కొన్నారు.

వర్సిటీలో అరికెల జన్మదినం

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): మాజీ ఎమ్మెల్సీ, తెదేపా జిల్లా అధ్యక్షుడు అరికెల నర్సారెడ్డి జన్మదినోత్సవాన్ని తెలంగాణ విశ్వవిద్యాలయంలో మంగళవారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలుర వసతిగృహంలో కేక్ కట్ చేశారు. తెవివి అభివృద్ధి కోసం అరికెల నర్సారెడ్డి శాసన మండలిలో అనేక మార్లు ప్రస్తావించారని టీఎన్ఎస్ఎఫ్ వర్సిటీ అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జీవన్, రవీందర్‌నాయక్, అనిల్, సాయి, తుకారాం, లింగ్యానాయక్ తదితరులు ఉన్నారు.

వినాయక ఉత్సవ కమిటీ ఎన్నిక

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో బాలుర వసతిగృహంలో వినాయక ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ ఇన్‌ఛార్జిగా అనిల్, అధ్యక్షుడిగా అశోక్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రాకేశ్, కోశాధికారిగా రవీందర్, సలహాదారులుగా సంతోష్‌నాయక్, ప్రశాంత్, జీవన్, ఆర్య, సభ్యులుగా రాజు, సురేశ్, అనిల్, గణేస్, చందర్ తదితరులను ఎన్నుకున్నారు.

శ్రీరాంసాగర్ జలాశయానికి కొనసాగుతున్న వరద

60 వేల క్యూసెక్కుల పైన ఇన్‌ఫ్లో



శ్రీరాంసాగర్ జలాశయం నీటిమట్టం

పోచంపాడ్(మెండోరా), న్యూస్‌టుడే: శ్రీరాంసాగర్ జలాశయానికి వరద ఉద్ధృతి కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి మంగళవారం 60 వేల క్యూసెక్కుల పైనే వరద నీరు వచ్చి చేరింది. దీంతో జలాశయం నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఇన్‌ఫ్లో ఉదయం కాస్త తగ్గినప్పటికీ మధ్యాహ్నం మళ్ళీ ఎక్కువైంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 1067 అడుగుల నీరు ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టులో ప్రస్తుతం నిల్వ 23.601 టీఎంసీలు. పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యం 90 టీఎంసీలు. గతేడాది ఇదే రోజు ప్రాజెక్టులో 1075.10 అడుగుల(39.953 టీఎంసీలు) నీరు ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 500 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు వారు చెప్పారు.

మొరం అక్రమ దందాపై చర్యలు తీసుకోవాలి

స్థాయీ సంఘ సమావేశంలో ఛైర్మన్

జిల్లాపరిషత్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో జరుగుతున్న మొరం అక్రమ దందాపై చర్యలు తీసుకోవాలని జిల్లాపరిషత్ ఛైర్మన్ రాజు అన్నారు. జడ్పీ స్థాయీ సంఘం-2 గ్రామీణాభివృద్ధి సమావేశం మంగళవారం ఉదయం ఛైర్మన్ అధ్యక్షతన జరిగింది. భూగర్భ గనుల శాఖ పనితీరుపై చర్చకు రాగానే ఛైర్మన్ మాట్లాడారు. రెండు జిల్లాల్లో అనుమతి లేకుండా ఉన్న మొరం తవ్వకాలపై దృష్టి సారించాలన్నారు. భూమి సర్వే చేయాలని పదే పదే కోరినా ఎందుకు స్పందించలేదని కామారెడ్డి భూమి కొలతల అధికారి శ్రీనివాస్‌ను ఛైర్మన్ ప్రశ్నించారు. సిబ్బంది కొరత వలన కొంత ఇబ్బంది అవుతుందని సదరు అధికారి ఛైర్మన్‌కు విన్నవించారు. గ్రామాల్లో 750 జాబ్‌కార్డులు కల్గిన ఉపాధి హామీ కూలీలకు ఒక క్షేత్ర స్థాయి సహాయకుడు ఉండాలని.. కానీ ఒక గ్రామంలో వెయ్యి మందికి ఒక క్షేత్ర స్థాయి సహాయకుడు ఉన్నారని..ఇలా ఉండడం ద్వారా హాజరు వేయడం కష్టం అవుతుందని సభ్యుడు తానాజీరావు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధి హామీ ద్వారా శ్మశాన వాటికల నిర్మాణ పనులు నిజామాబాద్ జిల్లాలో ప్రారంభించారని, కామారెడ్డి జిల్లాలో ఎందుకు ముందుకు సాగడం లేదని ఛైర్మన్ పీడీని అడిగారు. వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని కామారెడ్డి పీడీ చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. అర్హులైన వారు వితంతు పింఛన్‌కు దరఖాస్తు చేసుకుంటే ఆరు నెలలు అయినా రావడం లేదని..మంజూరు కాకుండా పెండింగ్‌లో ఉన్న పింఛన్ల విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలని రెండు జిల్లాల పీడీలను ఆదేశించారు. ఈ సమావేశంలో సభ్యులు లక్ష్మి, మాధవరావు, స్వాతి, జడ్పీ సీఈఓ గోవింద్‌తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



జడ్పీ స్థాయీ సంఘ సమావేశంలో పాల్గొన్న ఛైర్మన్ రాజు, వైస్ ఛైర్మన్ సుమన, అధికారులు, సభ్యులు

పలు పథకాలు ప్రజలకు తెలియజేయాలి

పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పలు పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ సుమనరెడ్డి అన్నారు. జడ్పీ స్థాయీ సంఘం-3 వ్యవసాయం సమావేశం మంగళవారం మధ్యాహ్నం ఆమె అధ్యక్షతన జరిగింది. జడ్పీ ఛైర్మన్ రాజు పాల్గొన్నారు. ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశంతో గొర్రెలను పంపిణీ చేసిందని,వాటికి సరైన విధంగా వైద్యం అందించే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో సభ్యులు సామెల్ చిన్న బాలి, సరోజతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

చోరీ సొత్తు స్వాధీనం

నిజాంసాగర్, న్యూస్‌టుడే: సంచలనం సృష్టించిన కొమలంచ కుర్మ బాలమణి వ్యవహారం కొలిక్కివచ్చింది. అసలు నిజం బహిర్గతం అయింది. మండలంలోని తన్కిపల్లి తండాకు చెందిన గోపిసింగ్ నివాసంలో గత నెల 31న దొంగతనం జరిగి రూ.26వేల నగదుతో పాటు రెండున్నర తులాల బంగారాన్ని కొమలంచ గ్రామానికి చెందిన రాజశేఖర్ దొంగిలించారు. దొంగిలించిన సొత్తును తన తల్లి కుర్మబాలమణికి ఇచ్చారు. దొంగతనం సొత్తును ఇవ్వాలంటూ బాలమణితో పాటు ఆమె భర్త మల్లయ్యను అదే రోజు రాత్రి ఎస్సై అంతిరెడ్డి కోరారు. దానికి నిరాకరించిన బాలమణి తనను ఎస్సై కొట్టడంతో పాటు ఇంట్లోకి చొరబడి రూ.50వేల నగదు, బంగారు ఆభరణాలు అపహరించాడంటూ ఎస్పీతో పాటు మానవ హక్కుల కమీషన్‌ను కలిసి విన్నవించారు. తీరా మంగళవారం బాలమణి ఆమె భర్త మల్లయ్య నిజాంసాగర్ పోలీసుస్టేషన్‌లో లొంగిపోయారు. తన కుమారుడు దొంగిలించిన సొత్తును తనకే అందించాడని కానీ పోలీసులకు భయపడి కేసులో ఇరుక్కుంటానన్న భయంతోనే ఎస్సై కొట్టాడంటూ అబద్ధం సృష్టించానని వాపోయారు. దొంగిలించిన సొత్తుతో పాటు బాలమణి-మల్లయ్యలను విలేకరుల ముందు ప్రవేశపెట్టారు.


నిందితులను ప్రవేశపెడుతున్న ఎస్సై అంతిరెడ్డి

బిచ్కుందలో చోరీ

బిచ్కుంద,న్యూస్‌టుడే: బిచ్కుంద మండల కేంద్రంలోని మిషన్ కల్లాలి ప్రధాన రోడ్డుపై ఉన్న కిరాణ దుకాణంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడారు. ప్రధాన రోడ్డుపై ఉన్న దుకాణం తెరచి ఉన్నట్లు మంగళవారం ఉదయం గుర్తించారు. సిగరేట్లు, కూల్‌డ్రింక్స్, రూ.10 వేల విలువ గల ఇతర వస్తువులను ఎత్తుకెళ్లినట్లు బాధితుడు పేర్కొన్నాడు.

హరియాణా నిందితులు.. రైళ్లలో చోరీలు

60 తులాల బంగారు నగలు స్వాధీనం

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: రైళ్లలో ప్రయాణికుల్లా నటిస్తూ బంగారు నగలను ఎత్తుకెళ్తున్న నలుగురు హరియాణా నిందితుల ముఠాలోని ఇద్దరిని నిజామాబాద్ జీఆర్పీ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.18 లక్షల విలువైన 60 తులాల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే ఇన్‌ఛార్జి ఎస్పీ రాజేంద్రప్రసాద్, సికింద్రాబాద్ రూరల్ డీఎస్పీ నాగేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, ఎస్సైలు శ్రీనాథ్, ప్రమోద్‌కుమార్, నాగేశ్వరరెడ్డి.. మంగళవారం విలేకర్లకు వివరించారు. హరియాణాలోని హిస్సార్ జిల్లాకు చెందిన రోషన్(32), రణ్‌వీర్ (30) అదే ప్రాంతానికి చెందిన మరో ఇద్దరితో కలిసి రైళ్లలో ప్రయాణికుల సంచుల్లోని నగలు, నగదును దొంగలిస్తున్నారు. ఆగస్టు 4న నాగర్‌సోల్ రైల్లో మహిళ బ్యాగులోని నగలను.. మరోసారి నాగావళి రైల్లో.. ఆభరణాలను చోరీ చేశారు. బాసర-నిజామాబాద్ స్టేషన్ల మధ్య ఉన్న జానకంపేట ప్రాంతంలోనే వారు దొంగతనాలకు పాల్పడ్డారు. సోమవారం రైళ్లలో తనిఖీలు చేపడుతుండగా నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో ఒకటో ప్లాట్‌ఫాంపై హైదరాబాద్‌కు బయలుదేరబోతున్న నిందితులను పట్టుకున్నారు. మరో ఇద్దరు పారిపోయారు. మొత్తం ఎనిమిది కేసులు నమోదయ్యాయి. నిందితులు గతంలో హరియాణాలోని బస్సుల్లో దొంగతనాలు చేసేవారు.

బాలసదనం నుంచి ఇద్దరు బాలికల పరారీ

కరీంనగర్ (మంకమ్మతోట), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని బాలసదనం నుంచి సోమవారం అర్ధరాత్రి ఇద్దరు బాలికలు తప్పించుకొని పారిపోయారు. సోమవారం రాత్రి వరకు అందరితో పాటు ఉన్న ఆ బాలికలు మంగళవారం తెల్లారే సరికి కనిపించకుండా పోయారు. పలు కారణాల వల్ల న్యాయస్థానం సూచనల మేరకు బాలసదనంలో ఆ ఇద్దరు బాలికలకు తాత్కాలిక నివాసం కల్పించారు. రెండు నెలల కిందట వేర్వేరు కారణాల వల్ల బాలసదనంలో చేరిన వారు, ఒకేసారి తప్పించుకు పోవడానికి గల కారణాలు అంతు చిక్కడం లేదు. బాలికలు తప్పించుకున్నట్లు రెండో ఠాణాలో బాలసదనం అధికారులు ఫిర్యాదు చేశారు. బాలికల చరవాణిల ఆధారంగా వారు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. వారిని పట్టుకొని, తిరిగి తీసుకురావడానికి మన జిల్లా పోలీసులు ఆర్మూర్‌కు వెళ్లారు. బాలసదనంలో పూర్తిస్థాయి నైట్ వాచ్‌మెన్ లేకపోవడం, పర్యవేక్షణ కొరవడడం కారణంగా బాలికలు తప్పించుకు పోతున్నారనే వాదన కూడా ఉంది. గత రెండేళ్లలో బాలికలు తప్పించుకుపోవడం ఇది మూడోసారి. దీనిపై జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమ అధికారి ఎం.శారదను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా, బాలికల ఆచూకి తెలిసింది, వారిని తీసుకురావడానికి జిల్లా పోలీసులు ఆర్మూర్ వెళ్లారన్నారు. పారిపోయిన బాలికలు ప్రేమ, పెళ్లి వ్యవహారాలు, మేజర్ కాకపోవడం వంటి కారణాల వల్ల న్యాయస్థానం సూచన మేరకు తాత్కాలిక నివాసానికి వచ్చారన్నారు. బాలసదనంలో శాశ్వత నివాసముంటున్న బాలికల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు.

ముగిసిన నవోదయ క్రీడోత్సవం

వర్గల్, న్యూస్‌టుడే: సిద్దిపేట జిల్లా వర్గల్ నవోదయలో రెండు రోజులుగా ఉత్సాహంగా, ఉల్లాసభరితంగా జరిగిన క్రీడోత్సవం మంగళవారం సాయంత్రం ముగిసింది. నవోదయ విద్యాలయ సమితి.. సౌత్ ఇండియా రీజియన్ బాల్‌గేమ్స్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ క్లస్టర్ జట్ల ఎంపిక కోసం ఈ క్రీడలు నిర్వహించారు. ఈ మీట్ ఆద్యంతం అటు క్రీడాకారుల్లో, ఇటు స్థానిక విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి నింపింది. రాష్ట్రవ్యాప్తంగా 9 నవోదయ విద్యాలయాలకు చెందిన 330 మంది విద్యార్థులు హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాట్మింటన్‌లో పాల్గొన్నారు. ఆటల వారీగా అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన 180 మందిని అండర్ 14, 17, 19 బాలబాలికల జట్లుగా ఎంపిక చేశారు. జిల్లాలోని ఆయా క్రీడాసంఘాల తరపున వచ్చిన రెఫరీలు, పీఈటీలు ఈ జట్ల ఎంపిక నిర్వహించారు. ఇలా ఎంపిక చేసిన మొత్తం 30 జట్ల వివరాలను ప్రిన్సిపల్ వెంకటరమణకు అందజేశారు. ఈ జట్లు ఏపీలోని విజయనగరం(హ్యాండ్‌బాల్), ప్రకాశం-1(బ్యాడ్మింటన్), అనంతపురం(బాస్కెట్‌బాల్), కర్ణాటకలోని రాయచూర్(వాలీబాల్), కేరళలోని మల్లాప్పురం(ఫుట్‌బాల్) నవోదయ విద్యాలయాల్లో జరిగే రీజియన్ స్థాయి పోటీల్లో తెలంగాణ తరపున పాల్గొంటాయి.


రీజియన్ పోటీలకు ఎంపికైన వర్గల్ నవోదయ విద్యార్థులు

వర్గల్‌కే మొదటి స్థానం

క్లస్టర్ జట్ల ఎంపిక కోసం జరిగిన క్రీడోత్సవంలో వర్గల్ నవోదయ విద్యార్థులు అన్ని క్రీడాంశాలలో సత్తా చాటారు. 33 మంది బాలురు, 21 మంది బాలికలు వివిధ విభాగాలలో క్లస్టర్ జట్లకు ఎంపికై వర్గల్‌ను మొదటి స్థానంలో నిలిపారు. కరీంనగర్ నవోదయ నుంచి 27 మంది ఎంపికై రెండో స్థానంలో, నిజామాబాద్ 21 మందితో మూడో స్థానంలో నిలిచాయి. వరంగల్ 18, రంగారెడ్డి 17, అదిలాబాద్ 17, ఖమ్మం 10, మహబూబ్‌నగర్ 5, నల్గొండ నుంచి నలుగురు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపల్ వెంకటరమణ, వైస్‌ప్రిన్సిపల్ కోటేశ్వరరావు, పీఈటీలు ఆరిఫ్, హేమలత అభినందించారు. వీరంతా ఈనెల 24న రీజియన్ పోటీలు జరిగే ప్రాంతాలకు బయలుదేరి వెళతారు.

ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుదాం : పోచారం

కామారెడ్డి, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరం కృషి చేద్దామని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ వసతిగృహాల్లో పోషకవనాలు పెంచుతున్నామన్నారు. క్రమంగా పాఠశాలల్లో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా వీటిని మన జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత, గిరిజన కళాశాల వసతిగృహాల్లో మంత్రి పోచారం మంగళవారం పోషక వనాలను ప్రారంభించారు. ఆయా వసతిగృహాల ఆవరణల్లో పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కల్ని నాటారు. అనంతరం సమీకృత వసతిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. వాతావరణ పరిస్థితులతోపాటు, సరైన పోషకాహారం తీసుకోకపోవడం, రసాయన ఎరువులతో కూడిన ఆహార పదార్థాలు స్వీకరించడం వల్ల ప్రజలు రోగాల భారిన పడుతున్నారన్నారు. ప్రస్తుతం పెళ్లిళ్లు ఆడంబరంగా చేయటం, రోగాల నయం కోసం ఆస్పత్రుల కోసమే అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. జిల్లాల్లో ఎత్తుకు తగిన బరువు, ఎదుగుదల లేకపోవడం వంటి సమస్యలతో 36 శాతం మంది విద్యార్థులు బాధపడుతున్నారన్నారు. వసతిగృహాలకు నాసిరకం వస్తువులు తీసుకొస్తే చర్యలుంటాయన్నారు. సిక్కి రాష్ట్రంలో పూర్తిగా సేంద్రియ వ్యవసాయం చేస్తారన్నారు. పాలనాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుకునే వయస్సులో అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పనడకూడదన్నారు. జిల్లాలో 95 వసతిగృహాలకు గాను 54 చోట్ల పోషక వనాల కోసం స్థలాలు ఉన్నాయన్నారు. ఒక్కోచోట రూ.40 వేలతో డ్రిప్ విధానంలో, రూ. 5 వేలతో విత్తనాలు, ఇతర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. త్వరలో ఉన్నత పాఠశాలల్లో కూడా వనాలను పెంచనున్నామన్నారు. కార్యక్రమంలో జేసీ సత్తయ్య, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు దేవీదాస్, అంజయ్య, గంగాధర్, ఉద్యాన శాఖ జిల్లా అధికారి శేఖర్, వ్యవసాయాధికారి నాగేంద్రయ్య, ఆర్డీవో శ్రీను, తహసీల్దార్ రవీందర్, నాయకులు వేణుగోపాల్‌రావు, గోపిగౌడ్, బల్వంత్‌రావు, అంజనేయులు, వెంకటి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

TS RTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు
నిజామాబాద్ రీజియన్‌లోని వివిధ డిపోల పరిధిలో వర్క్ కాంట్రాక్టులు నిర్వహించుటకు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారాలను తేది. 23.08.2017 నుండి 04.09.2017 వరకు సంబంధిత డిపో మేనేజర్ల కార్యాలయాల నుండి పొందవచ్చును. (2) పూరించిన టెండరు ఫారాలను RM కార్యాలయం, నిజామాబాద్ కార్యాలయమునందు ఉంచబడిన టెండరు బాక్సులో తేది. 05.09.2017, 14.00 గం॥ల లోపు దాఖలు చేయవలెను. (3) మరిన్ని వివరాలకు మా వెబ్‌సైట్: http://tsrtc.telangana.gov.in ను సందర్శించండి. (4) ఎటువంటి కారణములు చూపకుండా ఏదేని లేదా అన్ని టెండర్లను రద్దుచేయు హక్కు TSRTC కి కలదు.
నెం. E2/122(2)/2017-RM:NZB, తేది: 21.08.2017 సం/- రీజినల్ మేనేజర్, నిజామాబాద్ రీజియన్


అరికెలకు శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా నాయకులు

అరికెల పుట్టినరోజు వేడుకలు

మోపాల్, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జిల్లాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి పుట్టినరోజు వేడుకలను మంగళవారం మోపాల్ మండల తెదేపా కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో జరిగిన వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను కట్ చేయించి శుబాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్న అరికెల భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షుడు భూమయ్య, నాయకులు శ్రీనివాస్, సాయన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ కవిత రాక

బోధన్: మండలంలోని సాలూర గ్రామంలో బుధవారం ఎంపీ కవిత ఎమ్మెల్యే షకీల్‌తో కలిసి పలు అభివృద్ధి పనుల ప్రారంభించనున్నారు. ఉదయం 9 గంటలకు గ్రామానికి చేరుకుని గ్రామంలో కొత్తగా నిర్మించిన గ్రంథాలయం, మినీ బస్టాండ్, మహిళా మండలి భవనం, సీసీ రహదారులు, అంగన్‌వాడీ భవనాలు ప్రారంభిస్తారు. ప్రజలను కలవడానికి పాదయాత్ర నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి హాజరవుతారు. తరువాత జిల్లా కేంద్రానికి వెళ్తారు.

తగ్గిన గోదావరి నీటి ఉధృతి

రెంజల్, న్యూస్‌టుడే: మండలంలోని కందకుర్తి వద్ద గోదావరిలో వరద నీటి ఉధృతి తగ్గుముఖం పట్టింది. రెండు రోజుల వర్షాలతో ఆదివారం పుష్కరఘాట్ వద్ద నీట మునిగిన శివాలయం మంగళవారం బయటకు తేలి కనిపించింది. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో నీటి ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. మహారాష్ట్ర నుంచి వచ్చే నీరు దిగువన శ్రీరాంసాగర్‌లోకి వెళ్తున్నాయి.



హైందవ సంస్కృతిలో ప్రతి పండగ పర్యావరణంతో ముడిపడి ఉంటుంది. మానవ మనుగడకు ప్రకృతి అందించే వనరులను పరిరక్షించుకోవడం ఈ పండగల అంతరార్థం. ప్రకృతి ఇచ్చిన వాటిని తిరిగి ప్రకృతికి సమర్పించడం పండగల్లో దాగిన పరమార్థం. ఆ ప్రకృతి దేవుడిగా కొలిచే వినాయకుడిని పూజించడంలో ఆధ్యాత్మికతతోపాటు శాస్త్రీయ కోణం ఉంది. ఆ శాస్త్రీయ కోణాన్ని విస్మరించి ప్రకృతికి హాని చేసేలా వ్యవహరిస్తున్నాం. ఆధ్యాత్మిక, శాస్త్రీయ కోణానికి పూర్తి విరుద్ధ విధానాలను ఆచరిస్తూ దేవుడికే విఘ్నాలను తెచ్చి పెడుతున్నాం. ముఖ్యంగా జలవనరుల స్వచ్ఛతకు చేటు చేస్తున్నాం.

విఘ్నాలు తొలగించవయ్యా విఘ్నేశా

న్యూస్‌టుడే, బోధన్ పట్టణం

అసలే వర్షాభావ పరిస్థితుల్లో జలవనరులు వెలవెలబోయి కనిపిస్తున్నాయి. దశాబ్దాలుగా పేరుకున్న పూడికకు తోడు పీవోపీ విగ్రహాల నిమజ్జనంతో పూడిక శాతాన్ని పెంచుతున్నాం. మిషన్ కాకతీయ పేరిట పూడిక తీసి పునరుద్ధరించినా వాటి ఫలితాలను పీవోపీ వినాయకుల వాడకంతో స్వల్ప వ్యవధిలోనే పూడిక పేరుకోవడానికి దోహదం చేయనున్నాయి. ఫలితంగా వ్యవసాయానుబంధ పశు సంపదపైనే తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆయా కుల వృత్తులను ప్రోత్సహించాలని చెరువుల్లో చేపల పెంపకం, కుర్మ గొల్లలకు గొర్రెల యూనిట్లు పంపిణీ, పాడి పరిశ్రమను భారీగా ప్రోత్సహిస్తోంది. కుల వృత్తులకు ఆధారమైన పశు సంపదకు ప్రాణాధారమైన నీటి వనరులను కలుషితం చేయడంతో వాటి మనుగడపైనే తీవ్ర ప్రభావం చూపించనుంది. సర్కారు చేపట్టిన కుల వృత్తు అభివృద్ధి కార్యక్రమానికి తుట్లూ పడే ప్రమాదముంది. ఒక్కటే విగ్రహం కదా అనుకుంటే ఆ ఒక్క విగ్రహంలోనే వినియోగించే రసాయనాలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయి. కాలువలు, నదులు, చెరువులు, నీటి కుంటల్లో ఎక్కడ నిమజ్జనం చేసినా దాని తీవ్రత క్రమంగా మిగితా వనరులకు విస్తరిస్తుంది. జలవనరుల వినాశనానికి పాల్పడుతున్న పీవోపీ విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రభుత్వం, పర్యావరణవేత్తలు మొత్తుకుంటున్నది అందుకే. నీటి పరిమాణం తక్కువ ఉన్న సందర్భాల్లో రసాయనాల కాఠిన్యత శాతం ఎక్కువ ఉంటుంది. చెరువుల్లో ఉన్న కాస్త నీరు పశువుల దాహార్తిని తీర్చడానికి అక్కర కొస్తుంది. అయితే ఆ జలమూ విషతుల్యమైతే పశువులకు కలిగే నష్టం అపారమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాల్సిన అవసరముంది.

ఇలా చేయాల్సి ఉండగా....

మట్టితో విగ్రహాన్ని తయారు చేసి నవరాత్రులు పూజిస్తారు. ఈ నవరాత్రులు 21 రకాల పత్రుల(ఆకుల)తో పూజలు చేయాలి. ఆవిరితో వండిన ఉండ్రాళ్లను నైవేద్యంగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ పూజా విధానానికి శాస్త్రీయ కోణం ఉంది. అదేమంటే.... వర్షాలకు జలాశయాల్లో పూడిక చేరుతుంది. ఈ మట్టితో వినాయకుడిని తయారు చేసి 21 రకాల ఔషధ గుణాలున్న పత్రులతో పూజించి జలవనరుల్లో నిమజ్జనం చేస్తారు. మట్టి చెరువులో కలిసిపోతుంది. వాటితో పాటు నీటిలోకి చేరే పత్రులు 23 గంటల్లో కుళ్లిపోయి ఆక్రోలాయిడ్స్‌ను విడుదల చేస్తాయి. ఇది సూక్ష్మక్రిములను నిర్మూలించి నీటికి ప్రాణవాయువును అందిస్తుంది. సంతుష్టిగా ప్రాణవాయువు అందిన నీటిని తాగు, సాగు నీటికి వినియోగించుకోవడానికి అనువుగా మారుతుంది. జలచరాలకు మేలు చేస్తుంది. తొమ్మిది రోజుల పూజల సందర్భంగా స్వామి వారికి సమర్పించే ఆవిరితో సిద్ధం చేసి ఉండ్రాళ్లు ప్రసాదంగా తినడం వర్ష రుతువులో మన ఆరోగ్యానికి మేలు. కొత్త నీరు, వాతావరణ పరంగా వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందొచ్చు.

జరుగుతున్న ప్రధాన నష్టాలు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను జలవనరుల్లో నిమజ్జనం చేయడంతో జల కాలుష్యం మొదటి సమస్య. ■ పీవోపీలో వినియోగించే రసాయనాలు, ఖనిజాలు నీటిలో కలిసిపోవడంతో జలాల్లో కాఠిన్యత పెరుగుతోంది. ■ వ్యర్థాలు తొలగించడం పెద్ద సమస్య. ముఖ్యంగా విగ్రహాల్లో వినియోగించే ఇనుప చువ్వలు పశువులకు, జలచరాలకు ప్రాణాంతకంగా మారుతున్నాయి. ■ ఈ నీటిని తాగుతున్న పశువుల జీర్ణవ్యవస్థపై దుష్ప్రభావం పడుతోంది. వాటి ఎదుగుదలలో లోపాలు తలెత్తుతున్నాయి. ■ సాగుకు వినియోగిస్తే ఆహారోత్పత్తుల దిగుబడి, నాణ్యత దెబ్బతింటోంది. ■ చేపలు వంటి జలచరాలు ప్రాణవాయువు అందకపోవడం, కలుషిత నీటిలో వృద్ధి చెందక నశించిపోతున్నాయి. ■ నీటి వనరుల్లో అడుగున చేరే పీవోపీ పొడి, ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలోకి నీటిని ఇంకకుండా నిరోధించడంతో భూగర్భజలాలు అడుగంటే ప్రమాదానికి కారణం.



పరమార్థం మరిచి పర్యావరణానికి చేటు

● మేల్కొంటే ఆనందమయం

ఉమ్మడి జిల్లా గణాంకాలు

జిల్లాలో చెరువులు	చేపలు పెంచే చెరువులు	హిందూ కుటుంబాలు	వినాయక నిమజ్జనం అయ్యే జలాశయాలు	ఈసారి చేపల లక్ష్యం	మండపాల్లో వినాయకులు సుమారు	మొత్తం పశు సంపద
3251	1308	5,95,335	600	4 కోట్లు	7,000	9,84,557

ఎత్తు... ఆకర్షణ వెంట పరుగులు....

గణేష్ ఉత్సవాలు... అంటేచాలు ఆయా మండపాల మధ్య విపరీతమైన పోటీ నెలకొంటుంది. ఎత్తైన విగ్రహం... ఆకర్షణీయ రూపం...రంగులపై పోటీ సాగుతోంది. ఈ నేపథ్యంలో పండగ పరమార్థాన్ని మరిచి విషపూరితమైన రసాయనాలతో సిద్ధం చేసిన ప్రతిమల వైపు మొగ్గు చూపుతున్నారు. పోటాపోటీగా మండపాలు పుట్టుకురావడంతో విగ్రహాల సంఖ్య పెరుగుతోంది. ఈ అవకాశాన్ని ఉపాధిగా మలచుకుని కొందరు తయారు చేస్తున్న విగ్రహాల్లో ఆకర్షణ కోసం విపరీతమైన రసాయనిక పదార్థాలను వినియోగిస్తున్నారు. వాటిని ప్రతిష్ఠించి జలవనరుల్లో నిమజ్జనం చేస్తూ జలకాలుష్యానికి పాల్పడుతున్నాం. ఫలితంగా పర్యావరణ సమతౌల్యం దెబ్బతింటోంది.



నిరుడు ప్రతిష్ఠించిన భారీ విగ్రహం(దాచిన చిత్రం)

ప్రమాదకర రసాయనాలు

పీవోపీలో వినియోగించే సిలికా, జింకు, చాక్‌పీస్, గాజు పొడులు అతి ప్రమాదకరమైనవి.

● ఎరుపు రంగు కోసం వినియోగించే మెర్క్యూరీ సల్ఫేట్‌తో చర్మ వ్యాధులు సంభవిస్తాయి.

● నలుపు కోసం వాడే లెడ్ ఆక్సైడ్, కాడ్మియంతో గ్రహణ శక్తి తగ్గుతుంది. మూత్రపిండాల జబ్బులు, పిల్లల శారీరక, మానసిక ప్రవర్తనలో మార్పులకు కారణమవుతుంది.

● నీలిరంగు కోసం వినియోగించే క్రోమియం అయోడైడ్‌తో అలర్జీ, ఉబ్బసం, న్యూమోనియా వస్తుంది. నికెల్‌తో ఎముకల బలహీనత, చర్మవ్యాధులు వస్తాయి. ఈ రంగులు కళ్లలో పడితే కంటి చూపు కోల్పోవాల్సి వస్తుంది.

● పాదరసం ధగధగల మెరుపుల కోసం వినియోగిస్తారు. ఇది ఊపిరితిత్తులు, జీర్ణక్రియలపై ప్రభావం చూపిస్తుంది. క్యాన్సర్, చర్మంపై పుండ్లు, రేడియం కంటి సమస్యలను తెచ్చి పెడుతుంది.

● పీవోపీ గట్టిదనం కోసం వినియోగించే ఇరిడియం నాడీ వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. కాడ్మియం రక్త ప్రసరణ వ్యవస్థపై ప్రభావం కనబరుస్తుంది. ధమనులు, సిరలను మొద్దుబారేలా చేస్తుంది.



బోధన్ శివారులో నీటిలో తేలుతున్న వినాయక ప్రతిమలు

అసలే అరకొర వర్షం...

పర్యావరణానికి సమతౌల్యత దెబ్బ తీస్తుఉండటంతో ఇప్పటికే అతివృష్టి, అనావృష్టి సమస్యలతో సతమతమవుతున్నాం. వర్షపాతం సరిగా నమోదు కావడంలేదు. దాంతో చెరువుల్లో చేరుతున్న నీరు అంతంతమాత్రంగానే ఉంటోంది. ఏ రకంగా చూసినా వర్షపు నీరే పాడి, పంటలకు మేలురకమైన వనరు. స్వచ్ఛమైన జలం కావడంతో జలాశయాల్లో నిల్వ ఉండే నీరు మంచిదని నిజాంసాగర్ ప్రాజెక్టు కింద నిరుడు యాసంగి పంటల్లో సాధించిన దిగుబడే నిదర్శనం. మంచినీటితో దిగుబడి ఎక్కువ వస్తుంది. పశువులకు సైతం జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. పీవోపీ వినాయకులను నిమజ్జనం చేయడంతో స్వచ్ఛత దెబ్బతిని పశువుల జీర్ణక్రియపై దుష్ప్రభావం చూపిస్తుంది.

అలుగు పారిన చెరువులు	వర్షపాతం కురవాల్సింది	కురిసింది
40 శాతం	632 మి.మీ.	477.9 మి.మీ.

ఇలా చేస్తే..

బోధన్ మండలంలోని లంగ్డాపూర్ గ్రామంలో ఊరంతా కలిసి ఒక్కటే విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అలా పల్లెల్లో సమానత్వాన్ని చాటేలా అందరూ కలిసి ఒక్కటే విగ్రహం నెలకొల్పడం. పట్టణాల్లో మాదిరిగా వినాయక నిమజ్జనానికి ప్రత్యేకంగా కేటాయించిన జలవనరులనే వినియోగించాలి. సాధ్యమైనంత వరకు తక్కువ ప్రతిమలు ఉండేలా చూడటం అవీ మట్టివే ప్రతిష్ఠించేలా చేస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. పర్యావరణహితం కోరడమంటే సమాజానికి సేవ చేసినట్లే. అదే మాధవ సేవ అవుతుందన్న విషయాన్ని గుర్తించాలి.



చేపల ఎదుగుదలకు అవరోధం

చెరువుల్లో చేపలకు స్వచ్ఛమైన నీరు ఉంటేనే సరైన క్రమంలో ఎదుగుతాయి. విషపూరితమైనవి ఏవైనా నీటిలో కలిస్తే వాటి ఎదుగుదలను నిరోధిస్తాయి. నిర్ణీత కాలావధిలో ఎదగాల్సిన పరిమాణంలో వృద్ధి చెందవు. ఒక్కోసారి కలుషిత పరిస్థితుల్లో మృత్యువాత పడతాయి. చేపల చెరువుల్లో విషపూరిత రసాయనాలున్న విగ్రహాలను నిమజ్జనం చేయరాదు. - **డోలిసింగ్, ఎఫ్‌డీవో**

పశువులు వినియోగించే చెరువులను మినహాయించాలి

మంచినీళ్లు దొరకలేదంటే మనం మినరల్ వాటర్ తెచ్చుకుని తాగుతాం. కానీ పశువులకు ఏం తెలుస్తుంది. అందుబాటులో ఉన్న నీటినే సేవిస్తాయి. పీవోపీ విగ్రహాల కారణంగా చెరువు నీరు కలుషితమైతే వాటిని తాగిన పశువులు వివిధ రకాల వ్యాధుల బారిన పడతాయి. జీర్ణక్రియపై ప్రభావం పడుతుంది. కాబట్టి పశువులు నీటిని తాగే చెరువులు, జలవనరులను నిమజ్జనం నుంచి మినహాయించాలి. అసలు వాటిని వినియోగించకపోవడమే ఉత్తమం. - **డాక్టర్ లక్ష్మణ్, పశుసంవర్ధక శాఖ**



టెలిఫోన్ తీగలా అల్లుకు పోతా..

ఇది మద్నూర్‌లోని ఎత్తైన టెలిఫోన్ టవరును సాధారణంగా ఆ శాఖకు చెందిన ఉద్యోగులే ఎక్కడానికి ఇబ్బంది పడుతారు.. కానీ ఓ పచ్చని మొక్క తీగ మాత్రం ఏ ఇబ్బంది లేకుండా టవర్ కనిపించకుండా అల్లుకొని పోయింది.. చూపరులను ఆకట్టుకుంటోంది.
- న్యూస్‌టుడే, మద్నూర్

బాన్సువాడోళ్లు ఫిదా చేసిండ్రు

సినిమాలో నటించిన స్థానికులు

న్యూస్‌టుడే, బాన్సువాడ గ్రామీణం

ఒకప్పుడు తెలంగాణలో సినిమా అంటే ఉద్యమ పోరాటాలు, బందిపోట్లు, నక్సలిజం, నిజాం పాలకుల దురాగతాలపై మాత్రమే చిత్రాలు వచ్చాయి. ఇలాంటి ముద్రను చెరిపేస్తూ తీసిన ప్రేమకథా చిత్రం ఫిదా. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, పల్లెలు, వంటకాలు, ఆత్మీయత, అనుబంధాలు, యాసతో ప్రపంచానికి ఫిదా సినిమాలో చక్కగా చూపించారు దర్శకుడు శేఖర్ కమ్ముల. తెలంగాణ ప్రాంతంలోనూ ప్రేమకథా చిత్రాలు తీయవచ్చని చాటిచెప్పిన సినిమా ఫిదా. దీంతో ఒక్కసారి చిత్ర పరిశ్రమ తెలంగాణ ప్రాంతంలోనూ ప్రేమకథా చిత్రాలు తీయవచ్చనే నిర్ణయానికి వచ్చారు. ఇంతటి అద్భుత చిత్రం బాన్సువాడ నేపథ్యంలో తీయడంతో దేశవిదేశాలలో బాన్సువాడ పేరు మారుమోగుతోంది. భానుమతి రెండు కులాలు, రెండు మతాలు ఒక్కటే పీస్ హైబ్రిడ్ పిల్ల అంటూ పలికిన సంభాషణలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

ఫిదా చిత్రం పాతబాన్సువాడకు చెందిన పారిశ్రామికవేత్త విఠల్‌రెడ్డి ఇంట్లో చిత్రీకరించారు. షూటింగుకు నెల రోజుల ముందు నుంచే దర్శకుడు బాన్సువాడకు వచ్చి చిత్రీకరణకు అవసరమైన లొకేషన్లను పర్యవేక్షించారు. ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో అవసరమైన మార్పులు, చేర్పులను చేయించారు. కెమెరాలో చక్కగా కనిపించేందుకు చుట్టుపక్కల ఇళ్లకు రంగులు వేయించారు. పట్టణ పరిసర ప్రాంతాలతో పాటు పల్లెటూరి వాతావరణాన్ని, ఇక్కడి పంటల సాగును చూపించేందుకు గ్రామీణ ప్రాంతాలైన ఇబ్రహీంపేట్, పోచారం, నాచుపల్లి, నెమ్లి, వర్ని ప్రాంతంలోని పంట పొలాలను చిత్రీకరణకు ఎంచుకున్నారు. చిత్రంలో ఎక్కువ భాగం పచ్చని పంట పొలాల మధ్యే చిత్రీకరించారు. సెట్టింగులు లేకుండా సహజ సిద్ధమైన లొకేషన్లలోనే షూటింగ్ చేపట్టారు. సినిమాలో హీరోహీరోయిన్ల చేత బాన్సువాడ పేరును తరచూ పలికించడంతో ప్రేక్షకుల కేరింతలు మార్మోగుతున్నాయి. పూర్తి తెలంగాణ యాసతో వచ్చిన ఈ సినిమాలో ప్రతి ప్రేమను ఇక్కడి యాస, భాష, సంస్కృతి, సాంప్రదాయాలు, బతుకమ్మ ఆటలు పాటలతో సన్నివేశాలను ఉట్టిపడేలా తీశారు.



హీరోయిన్‌ను ఆటపట్టిస్తున్న బాన్సువాడ యువకులు

నటించాలనే తాపత్రంతో..

సినిమాలో నటించడానికి అవకాశం ఉందని తెలిసిన బాన్సువాడ ప్రాంత ప్రజలు షూటింగ్ లొకేషన్‌కు బారులుతీరారు. వెండితెరపై తమను తాము చూసుకోవాలని తాపత్రయపడ్డారు. సినిమా షూటింగ్ ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు వందల మంది సినిమాలో నటించారు. కొంతమందికి కొన్ని సీన్లలో అవకాశం దక్కించుకున్నారు. కొంత మందికి అవకాశం దక్కినా ప్రధాన పాత్రదారుల వెనుకే పరిమితమయ్యారు. అయినా ఎవరూ నిరుత్సాహపడలేదు. కళాశాలలో హీరోయిన్‌ను టీజ్ చేస్తున్న సన్నివేశం చిత్రంలో హైలెట్‌గా నిలిచింది. టీజ్, ఫైట్ సీన్‌లలో బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్, బోర్లం గ్రామాలకు చెందిన యువకులకు ప్రాధాన్యం ఇచ్చి అవకాశం కల్పించారు దర్శకులు. భానుమతి ఏం చేసిందో తెలుసా అంటూ అత్తకు ఫిర్యాదు చేసిన సీన్‌లో పాతబాన్సువాడకు చెందిన పద్మ అవకాశం దక్కించుకుంది. హీరోయిన్ బంధువులుగా, పెళ్లి కొడుకును ఎదుర్కొనే సీన్‌లో హీరో బంధువులుగా చాలా మంది నటించారు. వెండితెరపై తమనుతాము చూసి మురిసిపోతున్నారు.

నటించాలన్న కోరిక తీరింది..

సినిమాలో నటించాలనే కోరిక ఎప్పటి నుంచో ఉంది. కానీ ఎవరిని సంప్రదించాలో తెలియక ప్రయత్నించలేదు. శేఖర్ కమ్ముల చిత్రం బాన్సువాడలో చిత్రీకరిస్తున్నట్లు పత్రికల్లో రావడంతో ఎలాగైనా నటించాలనే పట్టుదలతో ప్రయత్నించాను. ప్రతి రోజు షూటింగ్ స్పాట్‌కి వెళ్లి అవకాశం కల్పించాలని అసిస్టెంట్ డైరెక్టర్ వెంటపడ్డా. దీంతో సినిమాలో హీరోయిన్ ఎంట్రీ సీన్‌తో పాటు కళాశాలలో ఆట పట్టించడం, ఫైట్ సీన్‌లో అవకాశం వచ్చింది. కొన్ని సీన్లలో భాగంగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లి నటించాను. చాలా ఆనందంగా ఉంది. వెండితెరపై కనిపించడంతో బంధువులు, స్నేహితులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ గుర్తింపుతో భవిష్యతులో సినిమాల్లో నటించడానికి అవకాశం వస్తే తప్పకుండా నటిస్తాను. - **సుదీప్, ఇబ్రహీంపేట్**



భానుమతిపై ఫిర్యాదు..

- పద్మ, పాతబాన్సువాడ

మా ఇంటి వద్దే సినిమా షూటింగ్ జరిగింది. సినిమాలో నటించడానికి అవకాశం ఉన్నట్లు తెలియడంతో వెళ్లాను. నాతో పాటు చాలా మంది వచ్చారు. కానీ నాకు మాత్రం ఓ సన్నివేశంలో సంభాషణలు ఇచ్చారు. భానుమతిపై అత్తకు ఫిర్యాదు చేసే సీన్‌లో నటించాను. తెరపై నన్ను నేను చూసుకొని ఆశ్చర్యపోయా. చాలా బాగా నటించావంటూ తెలిసిన వాళ్లు ఫోన్ చేస్తున్నారు. సినిమా ఇంతపెద్ద హిట్ కావడం సంతోషంగా ఉంది.



కథానాయిక అక్క స్నేహితురాలిగా..

- విజయలక్ష్మి

కథానాయిక అక్క స్నేహితురాలిగా నటించాను. పెళ్లి కూతురును ముస్తాబు చేసి పెళ్లిచూపులకు తీసుకువచ్చే సన్నివేశంతో పాటు మరో మూడు సన్నివేశాల్లో నటించా. ఫిదా సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. సినిమాలో నన్ను నేను చూసి మురిసిపోయా. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలు చూశాను కానీ నటిస్తానని ఏనాడూ ఊహించలేదు. మన బాన్సువాడలో అవకాశం వస్తుందని అస్సలు అనుకోలేదు. సినిమా ఇంతపెద్ద సక్సెస్ కావడం అందులో నేను నటించానన్న సంతృప్తి కలిగింది. ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నా సినిమాలో నటించే అవకాశాన్ని వదులుకోవద్దనే ఉద్దేశంతో ప్రయత్నించా.



చేతులు కలిపిన సేవాభావం

ఆదర్శం.. ఉజ్వల ఉద్యోగుల సేవా సమితి



గ్రామంలో సేవా సమితి సభ్యులు నిర్వహిస్తున్న మినీ గ్రంథాలయం

నస్రుల్లాబాద్, న్యూస్‌టుడే:

ఐదుగురు మిత్రులు కలిసి తాము సంపాదించిన దాంట్లో కొంత మొత్తం సేవా కార్యక్రమాలకు ఉపయోగించాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా నాలుగేళ్ల క్రితం ఐదుగురితో కలిసి సేవా సమితిని ఏర్పాటు చేసుకొని, కార్యక్రమాలను మొదలెట్టారు. ప్రస్తుతం ఆ సేవా సమితిలో 50మంది వరకు ఉద్యోగులు భాగస్వాములై తమ సేవలను విస్తరించారు. వారే నస్రుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామంలోని ఉజ్వల ఉద్యోగుల సేవా సమితి సభ్యులు.

2013లో ఏర్పాటు..

గ్రామంలోని ఆయా ఉద్యోగాలు చేసే పోతారెడ్డి, ఎ. సాయిలు, ఎన్. శ్రీనివాస్, సంజీవ్ రెడ్డి, కె. శ్రీనివాస్‌లు ఒకచోట చేరి గ్రామంలో సేవా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించుకున్నారు. తాము సంపాదించిన దాంట్లో కొంత మొత్తం దానికి వెచ్చించాలని నిర్ణయం తీసుకున్నారు. 2013 ఏప్రిల్‌లో ఉజ్వల ఉద్యోగుల సేవా సమితిని ఏర్పాటు చేశారు. సేవా సమితి అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలు, చేస్తున్న సేవలు నచ్చి 50మంది వరకు సభ్యులు చేరడంతో ప్రతిఏటా తమ సేవలను విస్తరిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

నాలుగేళ్లుగా కొనసాగిస్తున్నాం

- **పోతారెడ్డి, ఉజ్వల ఉద్యోగుల సేవా సమితి అధ్యక్షుడు**

గత నాలుగేళ్లుగా మా సేవా సమితి తరఫున కార్యక్రమాలను కొనసాగిస్తున్నాం. ప్రతి ఏటా ఏదో ఒక సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్నాం. నేను విశ్రాంత ఉపాధ్యాయుడిని. సంపాదించిన దాంట్లో కొంతైనా సేవా కార్యక్రమాలకు ఉపయోగించాలనుకున్నాను. దానిని ఆచరణలో పెట్టా.



కార్యక్రమాలను విస్తృతం చేస్తాం

- **శ్రీనివాస్, సేవా సమితి కోశాధికారి**

మా సేవా సమితి ద్వారా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తాం. ప్రతి ఏటా గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తూ విద్యార్థులకు పుస్తక ప్రాముఖ్యతను తెలిపేలా ప్రయత్నం చేస్తున్నాం. అలాగే భవిష్యత్తులో మరికొన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాం.



సేవా సమితి సభ్యులు చేసిన కార్యక్రమాలు

గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం, వాటర్ ప్లాంటు ఏర్పాటుకు రూ.50వేల విరాళం అందజేత ◆ వాటర్ ప్లాంటు నిర్వహణ ఈ సేవా సమితి సభ్యులు చూస్తారు ◆ ప్రతి సంవత్సరం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తూ, విద్యార్థులకు రూ. 10వేల విలువ గల బహుమతులను అందజేస్తారు ◆ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.18వేలతో తాగునీటి మినీ ట్యాంకు ఏర్పాటు చేయడం ◆ గత నాలుగేళ్లుగా వేసవిలో చలి వేంద్రం ఏర్పాటు ◆ గత రెండేళ్లుగా ప్రాథమిక పాఠశాలకు ఒక విద్యావలంటర్‌ను నియమించి, వారికి వేతనం అందజేయడం ◆ సంస్థ సభ్యుల ద్వారా పాఠశాలలో గత రెండేళ్లుగా 10వ తరగతి చదివే 10మంది విద్యార్థులకు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు కావాల్సిన సామగ్రి అందిస్తున్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

గణేశ్ ఉత్సవం.. కావాలి ప్రశాంతం..



వినాయక చవితి. ఈ పండగ వచ్చిందంటే చాలు. వాడవాడలా వినాయక ప్రతిమలు వెలుస్తాయి. ప్రతి గల్లీలో సందడి నెలకొంటుంది. ఈ నవరాత్రుల్లో ఉన్నంత హడావిడి మరెప్పుడూ కనిపించదు. జిల్లా వ్యాప్తంగా గణేశ్ మండపాల సంఖ్య 1500 పైబడి ఉంటుంది. ఈసారి కూడా అంతకు మించి మండపాలు ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో గతేడాది చోటు చేసుకున్న దృష్టాంతాలను ఈసారి తిరిగి చోటు చేసుకోకుండా అప్రమత్తం అవ్వాల్సి ఉంది. ప్రత్యేకించి పోలీసుల సూచన మేరకు మండపాలు అనుమతి తీసుకోవటం మొదలు వారి కనుసన్నల్లో ముందుకు సాగాలి. ఇతర విద్యుత్, అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనానికి సహకరిస్తేనే నవరాత్రుల సంతోషం ఏడాదంతా ఉంటుంది.

న్యూస్‌టుడే, ఇందూరు సిటీ, కామారెడ్డి

గణేశ్ ఉత్సవాల సందర్భంగా పోలీసు శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ఉత్సవాల సమయంతో పాటుగా నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసుల ఆజమాయిషీ ఉంటుంది. ఈ నేపథ్యంలో మనం ఎక్కడ విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. ఏ రోజు నిమజ్జనం చేస్తున్నాం. నిమజ్జనానికి ఎక్కడికి తీసుకెళ్తాం.? అనే వివరాలు పోలీసు శాఖకు స్పష్టంగా తెలపాల్సి ఉంటుంది. ఈ సమయంలో వారు వాహనానికి ప్రత్యేక నంబరుని కేటాయిస్తారు. ఇదే సమయంలో ఏదైనా సమస్య ఉత్పన్నం అయినప్పుడు అదుపు చేసేందుకు వీలుగా పోలీసులకు సహకరించాల్సి ఉంటుంది.

పోలీసుల సూచనలు పాటించాల్సిందే

అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి

అనుమతి ఇలా పొందాలి



మండపాల నిర్వాహకులు తమ పరిధి ఠాణా అధికారి వద్దకు వెళ్లి లిఖితపూర్వకంగా వివరాలు తెలపాల్సి ఉంటుంది. అనుమతి కోరుతూ వారికి దరఖాస్తు ఫారాన్ని అందిస్తే అక్కడి నుంచి సబ్ డివిజన్ ఏసీపీకి పంపుతారు. ఏసీపీ అధికారి చివరగా అనుమతి ఇవ్వాలా? వద్దా? అనేది నిర్ణయిస్తారు. పూర్తి అనుమతి వచ్చిన తర్వాతనే మండపం ఏర్పాటు చేయాలి.

ఇవి పాటించాల్సిందే

☛ మండపం ఏర్పాటు చేసేవారు రోడ్డుని పూర్తిగా ఆక్రమించకుండా జాగ్రత్త పడాలి. ☛ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా షెడ్డుని ఏర్పాటు చేయాలి.

☛ పోలీసు శాఖ నిర్ణయించిన సమయంలోపు కార్యక్రమాల్ని ముగించాల్సి ఉంటుంది.

☛ భారీ ప్రతిమలు ఏర్పాటు చేసిన షెడ్డుల వద్ద వరుసగా జనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలి.

☛ ప్రతిమలకు సమీపంలో పేకాట ఆడటం గాని మద్యం సేవించటం గాని పూర్తిగా నిషేధం.

☛ ఇక్కడికి వచ్చే మహిళల రక్షణ పట్ల నిర్వాహకులు ఓ కన్నేసి ఉంచాలి. ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే సత్వరమే పోలీసులకు సమాచారం అందించాలి.

☛ పాఠశాలలు, ఆస్పత్రులు, కార్యాలయాలు ఇతర ముఖ్యమైన ప్రదేశాలు ఉన్న చోట ప్రతిమలు ఏర్పాటు చేసిన వారు పగటి సమయాల్లో ఎక్కువ ధ్వనితో సౌండ్ సిస్టం వినియోగించటం పూర్తి నిషేధం.

అత్యవసరంలో సంప్రదించాల్సిన నంబర్లు

సీపీ, నిజామాబాద్	– 94407 95400
ఏసీపీ, నిజామాబాద్	– 94407 95405
ఏసీపీ, బోధన్	– 94407 95406
ఏసీపీ, ఆర్మూర్	– 94407 95404
కామారెడ్డి జిల్లా ఎస్పీ	– 83329 31100
కామారెడ్డి డీఎస్పీ	– 94407 95426
ఎల్లారెడ్డి డీఎస్పీ	– 94408 95000
బాన్సువాడ డీఎస్పీ	– 94906 17639
కమిషనరేట్ కంట్రోల్ రూం	– 94906 18000

డయల్ 100

ఈ ప్రమాదాల్ని దూరం చేద్దాం

గణేశ్ మండపాల వద్ద అగ్నిప్రమాదాలు జరుగకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతేడాది ఉత్సవాల సందర్భంగా జిల్లాలోని ఓ రెండు మండపాల వద్ద చిన్నపాటి ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. నిర్వాహకులు తక్షణమే స్పందించటంతో ప్రమాదం తప్పింది. ఈసారి ఆ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.



☛ ప్రతి మండపం వద్ద ఓ డబ్బాలో ఇసుక, నీటి సౌకర్యం ఉండేలా చూడాలి

☛ ఎల్లప్పుడు ఓ డ్రమ్ములో నీటిని నింపుకొని ఉంటే మంచిది ☛ విద్యుత్తు వైర్లు, బోర్డులు పక్కాగా ఏర్పాటు చేయాలి

☛ దేవుని వద్ద వెలిగించే దీపం పట్ల జాగ్రత్తగా ఉండాలి.

☛ దీపం చుట్టుపక్కల కాగితాలు, వస్త్రాలు గాని ఉండకుండా చూడాలి.

సంప్రదించండిలా..

నిజామాబాద్ అగ్నిమాపక కార్యాలయం	- 08462-221352
డివిజినల్ అగ్నిమాపక అధికారి	- 99499 91082

హెచ్చరిక బోర్డులు అవసరం



మిషన్ కాకతీయలో భాగంగా పనులు జరిగిన చెరువుల వద్ద లోతైన గుంతలు ఉన్నచోట ప్రమాదకర ప్రాంతాలుగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని నీటి పారుదల శాఖ అధికారులు ప్రకటించారు. కానీ, ఇప్పటి వరకు జిల్లాలోని ఏ చెరువుల వద్ద కూడా ఫ్లెక్సీలు, డేంజర్ స్టిక్కర్లు ఏర్పాటు చేయలేదు. ఈ నేపథ్యంలో స్థానిక అధికారుల్ని గాని నీటి పారుదల శాఖ అధికారుల్ని సంప్రదిస్తే బాగుంటుంది.

విద్యుత్తుతో జాగ్రత్త

మండపాల వద్ద విద్యుత్తు సరఫరా కోసం గతంలో నిబంధనలను ఉల్లంఘించి తీగలకు వైర్లు వేసేవాళ్లు. అయితే ఈసారి దీనికి విద్యుత్తు శాఖ చెక్ పెట్టింది. తప్పనిసరిగా మండపాల నిర్వాహకులు విద్యుత్తు సరఫరా కోసం అనుమతి తీసుకోవాలని ప్రకటించింది. అనుమతి పొందిన వారికి తామే సరఫరా కల్పిస్తామని, ఇందుకు కనీస ఛార్జీలు వసూలు చేస్తామని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కనీస ఛార్జీలు చెల్లించి సురక్షితమైన విద్యుత్ సరఫరా వ్యవస్థను పొందటమే ఉత్తమం.



◆ విద్యుత్తు సరఫరా పొందటానికి తమ పరిధిలోని సబ్‌స్టేషన్ ఏఈను సంప్రదించాలి. ఓ దరఖాస్తు ఫారాన్ని నింపి అనుమతి పొందాలి.

◆ అనుమతి పొందిన వారికి నిబంధనలకు అనుగుణంగా అధికారులే కరెంటు సరఫరాను అందిస్తారు.

◆ కరెంటు సౌకర్యం తీసుకున్న తర్వాత మండపంలో పక్కాగా బోర్డుల వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి.

◆ మామూలుగా తీగలు వేలాడేలా ఉంచటం మంచిది కాదు. వర్షపు నీరు పడి విద్యుదాఘాతానికి గాని అగ్ని ప్రమాదానికి గాని దారితీస్తుంది.

◆ నిమజ్జనం రోజున వాహనాల్లోను పక్కాగా బోర్డులను ఏర్పాటు చేయాలి.

◆ నిపుణులై అనుభవం ఉన్న వారితోనే విద్యుత్తు తీగలకు కొండీలు వేసేలా చూడాలి. ఈ సమయంలో వర్షం పడితే చేతులకు గ్లౌజ్‌లు ధరించి కర్రలను ఉపయోగించాలి.

విద్యుత్ శాఖ కంట్రోల్ రూం : 94408 116000

యంత్రాంగం కర్తవ్యం

● గణేశ్ ఉత్సవాల దృష్ట్యా నిజామాబాద్ నగరంతో పాటు ముఖ్య పట్టణాల్లో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా పోలీసులు చర్యలు చేపట్టాలి. భారీ విగ్రహాలు ఏర్పాటు చేసిన చోట పూర్తిగా దారులు నిలిపిన ప్రదేశాల్లో ప్రత్యామ్నాయ దారులు చూపాలి. ● గణేశ్ ఉత్సవాల సమయాల్లోనే పూజా కార్యక్రమాలకు వెళ్లిన సమయంలో దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉంది. వీటిని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యల్ని చేపట్టాలి. ● నిమజ్జనం రోజున అన్ని చెరువులు, వాగులు, నదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసేలా రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపట్టాలి. ప్రతి ప్రదేశం వద్ద అధికార యంత్రాంగాన్ని అందుబాటులో ఉంచి చెరువు లేక నది లోతుని తెలిపేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలి. ఇందుకోసం ప్రత్యేక కంట్రోల్ రూంని ఏర్పాటు చేయాలి.



ఈత రాకుంటే దూరంగా ఉండండి

నిమజ్జన శోభాయాత్రలో యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు. ఇదే ఉత్సాహంలో తమకు ఈత రాకపోయినా విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు నీటిలో దిగుతున్నారు. అనంతరం నీటి మునిగి చనిపోతున్న దాఖలాలున్నాయి. ప్రతియేటా ఇలా మృతి చెందిన కేసులు 10 వరకు ఉంటున్నాయి. ఈసారి ఇలాంటి ఈ ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి.

● మిషన్ కాకతీయలో భాగంగా అంతటా చెరువుల పూడికతీత జరిగింది. చాలా చెరువుల్లో లోతైన గుంతలు ఉన్నాయి. ప్రస్తుతం వర్షాలు కురవటంతో అందులో నీరు చేరింది.

● ఈత రాని వాళ్లు చెరువులోకి దిగకపోవటం ఉత్తమం.

● ఈ విషయంలో తల్లిదండ్రులు సైతం తమ పిల్లల్ని అప్రమత్తం చేసుకోవాలి.

● కొందరికి ఈత వచ్చినా పీకల్లోతుగా మద్యం సేవించి చెరువులో దిగుతారు. ఇలాంటి వారు కూడా దూరంగా ఉండటం మంచిది.



నిమజ్జనంలో అప్రమత్తం



గణేశ్ నిమజ్జన శోభాయాత్రలో నిర్వాహకులు గాని యువకులు గాని అప్రమత్తంగా ఉండి తీరాల్సిందే. గతేడాది శోభాయాత్ర సందర్భంగా తమ నిర్లక్ష్యంతో పలువురు యువకులు ప్రాణాలో పోగొట్టుకున్నారు. నిజామాబాద్ ఎల్లమ్మగుట్టలో ఓ యువకుడు విద్యుదాఘాతంతో దుర్మరణం చెందాడు. జిల్లాలోని ఇలాంటి సంఘటనలు నాలుగైదు జరిగాయి. ఈసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.

☛ పోలీసులు నిర్దేశించిన మార్గంలోనే వరుస క్రమంలో విగ్రహాలను తరలించాలి. ☛ మద్యం సేవించి పూర్తి మత్తులో మునగడం మానుకోవాలి. ☛ ఎక్కువ ధ్వనితో డీజేలు ఏర్పాటు చేయటం నిషేధం. వీటిని ఏర్పాటు చేసుకోకుండా ఉండాలి. ☛ ఎలాంటి వదంతులు గాని పుకార్లు గాని వస్తే వాటిని నమ్మొద్దు. ☛ ముందుగా వెళ్లాలనుకొనే ఇతర ప్రతిమల నిర్వాహకులకు దారి ఇవ్వటం మంచిది. ముందు వరుసలో ఉండాలని గొడవలు పడటం సరికాదు.

అటు రక్షణ.. ఇటు బాధ్యత..

క్లిక్... క్లిక్

నిజామాబాద్ నగరానికి చెందిన మహిళా పోలీస్ తన చిన్నారిని ఎత్తుకొని విధులు నిర్వహిస్తూ మరో వైపు తల్లి ప్రేమను పంచుతోంది. మంగళవారం నిజామాబాద్ నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ పనులపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు రక్షణగా వచ్చిన ఓ మహిళా పోలీస్ రెండు బాధ్యతలు నిర్వహిస్తున్న దృశ్యాన్ని 'ఈనాడు' క్లిక్ మనిపించింది. – ఈనాడు, నిజామాబాద్



నాటిన ప్రతి మొక్కకు జియోట్యాగింగ్ చేయాలి

కామారెడ్డి, న్యూస్‌టుడే: హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కకు జియోట్యాగింగ్ చేయాలని ప్రిన్సిపల్ కార్యదర్శి రంజిత్‌కుమార్ సూచించారు. మంగళవారం ఆయన ఆయా జిల్లాల పాలనాధికారులు, ఇతర అధికారులతో వీసీలో హరితహారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని కచ్చితంగా పూర్తి చేయాలన్నారు. నాటిన ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో చేపట్టిన హరితహారం గురించి పాలనాధికారి సత్యనారాయణ వివరించారు. సంయుక్త పాలనాధికారి సత్తయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా అటవీశాఖాధికారిణి బాలమణి తదితరులు పాల్గొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఇటీవలి కాలంలో ఉభయ జిల్లాల్లో రైలు ప్రమాదాలు పెరిగాయి. తాజాగా కామారెడ్డి మండలం నర్సన్నపల్లిలో కవలు రైలు ఢీకొని మృతిచెందారు. గొర్రెలు, పశువుల మృత్యువాత నిత్యకృత్యం. కారణం.. రైల్వే ట్రాక్ పక్కనే నివాస గృహాలు ఉండడం. గ్రామాల పక్క నుంచి రైల్వే లైన్ వెళ్తున్నా.. ఎలాంటి కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు రైల్వే పట్టాల మీదుగానే రాకపోకలు కొనసాగించి.. ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం.

పట్టాలపైనే బతుకులు

– న్యూస్‌టుడే, నిజామాబాద్ అర్బన్, కామారెడ్డి, బోధన్ పట్టణం



→ గ్రామాలు, పట్టణాల పక్క నుంచి వెళ్తున్న ట్రాక్‌ను దాటుతూ పలువురు ప్రమాదాలకు గురవున్నారు. → వ్యవసాయ పనులకు, పశువులను మేపడానికి, ఇతర అవసరాలకు దగ్గర దారి అవుతుందని ట్రాక్‌పై వెళ్తున్నారు. → కేవలం నిజామాబాద్, కామారెడ్డి తదితర చోట్లనే కొంత వరకు రక్షణ గోడ నిర్మించారు.

పరిశీలన






నవీపేట మండలంలో రాంపూర్ వెళ్లాలంటే ఈ గేట్ దాటాల్సిందే

నవీపేట మండలంలో పట్టాలపై రైళ్ల రద్దీ ఎక్కువ. ఇక్కడ 14 కి.మీ.ల మార్గం ఉండగా రోజుకు 28 రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. నవీపేట స్టేషన్‌ఏరియా, ఫకీరాబాద్‌లో పట్టాల పక్కనే కాలనీలున్నాయి. పట్టాలు దాటితేనే గ్రామానికి వెళ్లగలిగే పల్లెలు మిట్టాపూర్, ధర్మారం, మహంతం, ఫతేనగర్ ఉన్నాయి. గ్రామాలకు వెళ్లే దారిలో గేట్లు మినహా భద్రతా చర్యలు తీసుకోలేదు. ఈ మార్గంలో తరచూ మూగజీవాలు రైలు ఢీకొని మృత్యువాత పడుతుంటాయి.



ఎడపల్లి మండలంలో ఎడపల్లి, ఎమ్మెస్సీ ఫారం, జాన్కంపేట్‌లో ఆవాసాల మధ్య నుంచే రైలు వెళ్తుంది. ఎమ్మెస్సీ ఫారంలోనే ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయి. పట్టాలకు, ఇళ్లకు మధ్యలో దూరం చాలా తక్కువ.

♦ నిజామాబాద్ నుంచి బోధన్‌కు 26 కి.మీ. మేర రైల్వే లైను ఉంది. ఈ మార్గంలో 12 చోట్ల రైలుగేట్లు ఉన్నాయి. ఒకచోట మాత్రం కాపలా లేని గేటు ఉంది. రైలు పట్టాల పక్కన ఆనుకొని ఉన్న గ్రామాలు బోధన్, శక్కర్‌నగర్, ఎడపల్లి, అంబం, సాటాపూర్, ఎం.ఎస్.ఫారం, శాస్త్రీనగర్, గోదాం రోడ్డు, అర్సపల్లి ఉన్నాయి.

♦ నిజామాబాద్ నుంచి ఫకీరాబాద్ సరిహద్దు వరకు 22 కి.మీ.ల పొడుగునా రైల్వే లైను ఉంది. ఈ మార్గంలో 8 గేట్లు ఉన్నాయి. నవీపేట, ఫకీరాబాద్ గ్రామాలు రైలు పట్టాలను ఆనుకొని ఉన్నాయి.

● నివాస గృహాల పక్క నుంచే రైల్వే మార్గాలు

● కనీసం రక్షణ కంచెలు లేని దుస్థితి

● ప్రతినెలా 15 కేసులు నమోదు

ఉమ్మడి జిల్లాలో ఇదీ పరిస్థితి ..

♦ నిజామాబాద్ నుంచి భిక్కనూరు వరకు రైల్వే లైను 70 కి.మీ. పొడవు ఉంది. మొత్తం 23 గేట్లు ఉన్నాయి. ఈ మార్గంలో చాలా గ్రామాల్లో పట్టాలకు రెండు వైపులా నివాస గృహాలు ప్రమాదకరంగా దర్శనమిస్తాయి. మాధవనగర్, డిచ్‌పల్లి, ఇందల్‌వాయి, ఉప్పల్‌వాయి, అడ్లూర్ ఎల్లారెడ్డి, కామారెడ్డి, తలమడ్ల, తిప్పాపూర్ ఉన్నాయి.

♦ నిజామాబాద్ నుంచి కొత్తగా వేసిన పెద్దపల్లి రైల్వే లైను జిల్లా సరిహద్దు కమ్మర్‌పల్లి వరకు ఉంది. ఈ మార్గం 53 కి.మీ.లు విస్తరించి ఉంది. మొత్తం మూడు గేట్లు ఉన్నాయి. రైలు పట్టాలకు పక్కన కమ్మర్‌పల్లి, మోర్తాడ్, ఆర్మూర్, అంకాపూర్, మామిడిపల్లి, ఒడ్డాట్‌పల్లి గ్రామాలున్నాయి.


గేదెలు మృత్యువాతపడ్డాయి



మా ఊరి వద్ద నా రెండు గేదెలు ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొని మృత్యువాత పడ్డాయి. దాదాపు రూ. 60 వేల నష్టం వాటిల్లింది. రక్షణ కంచె లేకపోవడంతోనే అటువైపు వెళ్లాయి. **- రాజయ్య, మోషంపూర్**



ఈ చిత్రంలో కనిపిస్తున్నది కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామం. పక్క నుంచి రైల్వేట్రాక్ ఉంది. చాలా నివాస గృహాలు ట్రాక్‌ను ఆనుకొనే ఉన్నాయి. పంట పొలాలకు, ఇతర పనుల కోసం పలువురు వ్యక్తులు రైలు పట్టాలపై నుంచే వెళ్తున్నారు. ఇక్కడ ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేవు. సమీపంలోనే వాహనాలు, ప్రజలు వెళ్లడానికి వంతెన ఉంది. సోమవారం కవలు ఇక్కడే ట్రాక్‌పైకి ఆడుకుంటూ వచ్చి అసువులు బాసారు.





ఈ చిత్రంలో ఉన్నది కామారెడ్డి మండలం అడ్లూర్. గ్రామ సమీపంలో ట్రాక్ వెంట ఎలాంటి రక్షణ చర్యలు లేవు. స్థానికులు కొందరు ట్రాక్‌పై గొర్రెలు, మేకలు, పశువుల్ని దాటిస్తుంటారు. గ్రామం చెంతన రైల్వేగేట్ ఉంది. ప్రత్యామ్నాయంగా దీనిని ఉపయోగిస్తారు. ఇటీవల ఇక్కడ రైలు ఢీకొని 25 గొర్రెలు మృతి చెందాయి.



ఈ చిత్రంలో ఉన్నది కామారెడ్డి మండలం అడ్లూర్ రైల్వేగేట్. సమీపంలోనే గ్రామం ఉంది. ఇక్కడే ప్రభుత్వ పాఠశాల ఉంది. గేటు ఉన్న చోట ఇరువైపులా 15 మీటర్ల మేర రక్షణ చర్యలు చేపట్టారు. గేటు వేసిన సమయంలో ఎవరూ దాటకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆ తర్వాత రక్షణ చర్యల్లేవు. ఇక్కడ నివాస గృహం ఉన్న వరకు కంచె ఏర్పాటు చేస్తే బాగుంటుంది.



ఇది రామారెడ్డి మండలం ఉప్పల్‌వాయి రైల్వేస్టేషన్. ప్లాట్‌ఫారం ఉన్నంత వరకు కంచె ఉంది. ఆ తర్వాత లేదు. పచ్చిక బయళ్లు ఉండటంతో పశువులు మేత కోసం వస్తున్నాయి. మరికొంత దూరం కంచె ఉంటే పశువులకు, మనుషులకు రక్షణ ఉంటుంది.



కామారెడ్డి పట్టణం గుండా వెళ్తున్న రైల్వేట్రాక్ ఇది. హైదరాబాద్ వైపు, నిజామాబాద్ వైపు వెళ్లే మార్గంలో కొంత దూరం రక్షణ కోసం గోడ నిర్మించారు. ఆ తర్వాత ట్రాక్ పక్కనే నివాస గృహాలు ఉన్నాయి. వారంతా పట్టాల పైనుంచే రాకపోకలు సాగిస్తుంటారు.



ప్రమాదంగా అర్సపల్లి వద్ద అధ్వానం

నిజామాబాద్ నగర శివారులోని అర్సపల్లి వద్ద రైలు పట్టాలు నివాస గృహాలను ఆనుకొని ఉన్నాయి. ఈ ప్రాంతంలో పట్టాలు దాటుతూ ప్రమాదానికి గురై మృతి చెందిన కేసులు వందల సంఖ్యలో ఉన్నాయి. నగర శివారులో మిర్చికాం పౌండ్, కోజాకాలనీలు సైతం రైలు పట్టాలను ఆనుకొనే ఉన్నాయి. ఇక్కడ విచిత్రమేమిటంటే.. పిల్లలకు రైలు పట్టాలే ఆట మైదానంగా మారిపోయింది. ఈ ప్రాంతంలో చిన్నారులు, పెద్దలు రైలు పట్టాల పక్కన కూర్చొని దర్శనమిస్తుంటారు. ఇంకొందరు పట్టాల పక్కనే నిలబడి సెల్‌ఫోన్ మాట్లాడుతుండడం నిత్యకృత్యం.

ప్రతినెలా 15 ప్రమాదాలు

ఉభయ జిల్లాల పరిధిలో రైలు పట్టాలపై ప్రతినెలా ఆత్మహత్యలు, ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృతి చెందిన వారు, ప్రమావశాత్తు పట్టాలు దాటుతుండగా మృతి చెందిన వారు, పశువులు, గొర్లు మృతి చెందిన ఘటనలు.. ఇలా సగటున 15 కేసులు నమోదవుతున్నాయి. త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడి కాళ్లు, చేతులు విరిగి బయట పడిన కేసులు 5 నుంచి 10 నమోదవుతున్నాయి. సంవత్సరానికి వందల సంఖ్యలో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.

ప్రజల్లో అవగాహన అవసరం

రైలు పట్టాల పక్కన ఇళ్లు ఉంటే గోడలు నిర్మించాలని, కంచె నిర్మించాలనే నిబంధనలు ఏమీ లేవు. కానీ, రైల్వే స్థలం ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు గోడలు నిర్మించాం. ఇనుప కంచె ఏర్పాటు చేశాం. ప్రస్తుతం మిర్చికాంపౌడ్ వద్ద రైల్వే పట్టాల పక్క ఉన్న నివాస గృహాల వారు రైల్వే స్థలం ఆక్రమించుకో వద్దనే ఉద్దేశంతో ప్రహరీ నిర్మించాం. ప్రస్తుతం ఈ గోడను 10 ప్రాంతాల్లో పగులగొట్టి పట్టాలపైనుంచే నడిచి వెళ్తున్నారు. ఇలా ఎన్ని గోడలు కట్టినా లాభం లేదు. ప్రమాదకరమైన చోట పట్టాలు దాటొద్దనే అవగాహన ప్రజల్లో రావాలి. గ్రామాల్లో సర్పంచులు, అభివృద్ధి కమిటీలు ముందుకొచ్చి కంచె ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది. **- రాజేషం, రైల్వే ఇంజినీరింగ్ విభాగం అధికారి**

నా భర్త రైలు ఢీకొని చనిపోయాడు



మా ఊరి పక్క నుంచే రైల్వేట్రాక్ వెళ్తుంది. 18 ఏళ్ల క్రితం నా భర్త మోహన్‌రెడ్డి ట్రాక్‌పై నుంచి వెళ్తుండగా రైలు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆయనను ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మరణించాడు. ఇద్దరు ఆడపిల్లల్ని కష్టపడి చదివిస్తున్నా. రైలు ప్రమాదం జరగకుంటే మా ఇంటి పెద్ద దిక్కు కోల్పోయే వాళ్లం కాదు. **- లావణ్య, మోషంపూర్**

రక్షణ చర్యలు ఉండాలి




రైలు మార్గం వెళ్తున్న గ్రామాల వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలి. ఎలాంటి కంచెలు లేకపోవడంతోనే పశువులు, మనుషులు దాటుతున్నారు. పిల్లలు సైతం ఆడుకుంటూ అటువైపు వెళ్తున్నారు. రైల్వే మార్గం ఉన్న గ్రామాల వద్ద కంచెలు ఏర్పాటు చేయాలి. **- ఉమారాణి, మోషంపూర్**

కంచె ఏర్పాటు చేయించాలి



ఎమ్మెస్సీ ఫారంలో ఇళ్ల మధ్య నుంచే రైళ్ల రాకపోకలు ఉంటాయి. మా గ్రామంలో పట్టాల పక్కన కంచె నిర్మిస్తే బాగుంటుంది. ఇక్కడ ఏమాత్రం ఏమరపాటుగా వ్యవహరించినా ప్రాణాలు పోతాయి. **- బషీర్, ఎమ్మెస్సీఫారం**

పిల్లలు చనిపోవడం బాధాకరం



రైల్వే ట్రాక్‌పైకి ఆడుకుంటూ వచ్చి కవలలు చనిపోవడం బాధాకరం. ఇళ్లకు దగ్గర ట్రాక్ ఉండటంతో అటువైపు చాలా మంది వస్తుంటారు. గ్రామాల పక్క నుంచి వెళ్తున్న మార్గంలో కంచెలు ఏర్పాటు చేయాలి. **- ద్యాప రాజు, మాజీ సర్పంచి నర్సన్నపల్లి**

పదోతరగతి

సాంఘికశాస్త్రం

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. 8°4' – 37°6' ఉత్తర అక్షాంశాలు, 68°7' – 97°25' తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.


ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?

జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.


ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.



జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.

2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?

3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
   1) SBI 2) World Bank
   3) Muthoot Finance
   4) Government of India 5) SEBI
2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
   1) 23 July 2) 31 July 3) 1 August
   4) 13 July 5) 28 July
3. The RBI sold the SGB to buyers through .....
   1) banks 2) designated Post Offices
   3) recognized Stock Exchanges
   4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above
4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
   1) Individuals 2) HUFs 3) Trusts
   4) Universities and Charitable Institutions
   5) All of above
5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
   1) 3 grams 2) 8 grams 3) 10 grams
   4) 1 gram 5) 12 grams
6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
   1) 5th year 2) 1st year 3) 4th year
   4) 2nd year 5) 3rd year
7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
   1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
   4) 2000 gms 5) 250 gms
8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
   1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
   4) 40 kgs 5) 30 kgs
9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
   1) Bonds are eligible for conversion into DEMAT form
   2) Bonds will be tradable on stock exchanges
   3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
   4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
   5) KYC (Know Your Customer) compulsory to buy
10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
    1) 2.50 % per annum 2) 1.50 % per annum
    3) 8.50 % per annum 4) 4.50 % per annum
    5) 7.50 % per annum
11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
    1) LIBOR-to-value 2) linked-to-value
    3) liability-to-value 4) loan-to-value
    5) locker rent-to-value
12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
    1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%
13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
    1)Average Net Bank Credit
    2)Adjusted Net Batch Credit
    3) Adjusted Nil Bank Credit
    4) Adjusted Net Bank Credit
    5) Allotment Net Bank Credit
14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
    1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%
15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
    1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%
16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
    1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%
17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
    1) 7.5% 2) 10.5%
    3) 6.8% 4) 8.2% 5)10.5%
18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
    1) 1 June 2016 2) 26 February 2016
    3) 1 February 2014 4) 21 December 2015
    5) 27 November 2014
19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
    1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%
20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
    1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%
21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
    1) Rs.1,000 crore
    2) Rs.5,000 crore 3) Rs.500 crore
    4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఉద్యోగాలు Jobs



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

- ✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
- ✦ వ్యవధి: ఏడాది.
- ✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్ల వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ✦ స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
- ✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
- ✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
- ✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటిస్ - 80, టెక్నీషియన్ అప్రెంటిస్ - 59)
- ✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
- ✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
- ✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేదీ: **2 సెప్టెంబరు**

✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 32.
- ✦ రిజిస్ట్రార్ - 1.
- ✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
- ✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
- ✦ జూనియర్ ఇంజినీర్ - 3.
- ✦ స్టాఫ్ నర్స్ - 4
- ✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
- ✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..

www.eenadupratibha.net

ముఖ్యమైన తేదీలు

- ★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు
- ★ ఇస్రోలో అప్రెంటిస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు
- ★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: 15 సెప్టెంబరు
- ★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: 4 సెప్టెంబరు

ప్రతిభ

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 15116
- ✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
- ✦ పట్వారీ - 140
- ✦ లీగల్ అసిస్టెంట్ - 13
- ✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
- ✦ ప్రైమరీ టీచర్ - 4366
- ✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
- ✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
- ✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
- ✦ డ్రాయింగ్ టీచర్ - 295
- ✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
- ✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
- ✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్స్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
- ✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
- ✦ మ్యూజిక్ టీచర్ - 46
- ✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేదీ: **15 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
- ✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
- ✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- ✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
- ✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
- ✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
- ✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 16
- ✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

- ✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేదీ: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: 36
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీజీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేదీ: **6 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి). అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి.

లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.

- ✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.

✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**

- ✦ హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.
- ✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
- ✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- ✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✦ చివరి తేదీ: **4 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ✦ సీట్ల సంఖ్య: 23.
- ✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- ✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
- ✦ పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు

✦ చివరి తేదీ: 31 ఆగస్టు


వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

హాయ్! బుజ్జీ!!

2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶ సరే కిట్టూ. బైబై మరి!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Protection = రక్షణ

● మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!



టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?

బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- *జి. వెంకట రమణ,* తూర్పునాయుడుపాలెం

....



టీచర్: రామూ! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?

రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- *పి. నారాయణ,* అనంతపురం

ప్రశ్నలోనే సమాధానం!


ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు ☐☐
2. Beatలో తిను ☐☐☐
3. Teamలో తేనీరు ☐☐☐
4. Stageలో వయసు ☐☐☐
5. Priceలో మంచు ☐☐☐
6. Partలో కళ ☐☐☐
7. Phoneలో ఒకటి ☐☐☐
8. Earthలో చెవి ☐☐☐

- *ఎస్. మణెమ్మ,* కాజీపేట

చుక్కలు కలపండి





చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- *జి. రమేష్,* పెనుబర్తి

పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X

☐☐☐☐☐

☐☐☐☐

☐☐☐☐

☐☐☐☐☐☐☐

☐☐☐☐☐☐☐



జవాబులు: బొమ్మలో ఉన్నవే: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పది కప్పలూ ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear

పర్యవేక్షణ కొరవడి పెడదోవ!

☛ నిందితుడి అరెస్టు
☛ రూ.4.51 లక్షల సొత్తు స్వాధీనం

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే: తల్లిని చంపిన తండ్రి జైలుకు వెళ్లడం... అండగా ఉండాల్సిన వరుసకు సోదరుడైన వ్యక్తి చితక బాదటం... నా అన్నవారు లేకపోవడంతో ఇంటి నుంచి పరారీ కావడం... పనికోసం ఎక్కడికి వెళ్లినా ఛీత్కారాలు.. ఆకలి నిద్రలు... వెరసి ఆ యువకున్ని నిందితుడిగా మార్చాయి. చిన్న చిన్న చోరీలతో మొదలైన ఆ యువకుడి చోర చరిత్ర గజదొంగ స్థాయికి చేరింది.. ఇళ్లకు వేసిన తాళాలను బద్దలు కొట్టి చోరీలకు పాల్పడుతున్న కేసులో బోడసు మహేష్ (24)ను చొప్పదండి పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి రూ. 4.51 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరీంనగర్ సీపీ వి.బి కమలాసన్‌రెడ్డి నిందితుడి అరెస్టు చూపించారు. సీపీ వివరాల ప్రకారం... జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన బోడసు మహేష్ (24) తల్లిని అతని తండ్రి 2007లో హత్యచేసి జైలుకు వెళ్లాడు. తల్లి హత్యానంతరం నిజామాబాద్ జిల్లాలోని భీంగల్‌కు వెళ్లి బంధువుల ఇంట్లో ఉన్నాడు. అక్కడే ఎనిమిదో తరగతి చదువుకున్నాడు. అనంతరం కులవృత్తిలో చేరారు. పనిలో ఏకాగ్రత చూపకపోవడంతో వరుసకు సోదరుడైన వ్యక్తి తీవ్రంగా కొట్టాడు. కుంగిపోయిన మహేష్ సోదరుడి జేబులో ఉన్న రూ.వెయ్యి దొంగిలించి కరీంనగర్ చేరుకుని లారీక్లీనర్‌గా పనిచేశాడు. కరీంనగర్ జిల్లాలో ఏడు జగిత్యాలలో నాలుగు, నిజామాబాద్‌లో మూడు దొంగతనాలకు పాల్పడ్డాడు. చోరీలు జరుగుతున్నందున కరీంనగర్ గ్రామీణ ఏసీపీ వి.తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి చోరీలపై నిఘా ఉంచారు. చోరీ చేసిన సొత్తును అమ్మేందుకు నిందితుడు మహేష్ చొప్పదండికి మంగళవారం రావడంతో పోలీసులకు సమాచారం అందింది. వెంటనే మహేష్‌ను పట్టుకుని అరెస్టు చేశారు. ఠాణాకు తరలించి విచారించగా రూ. 4,51,000 విలువగల బంగారు ఆభరణాలు, మూడు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మహేష్ అరెస్టు ద్వారా పోలీసులు 14 చోరీలు ఛేదించారు. కరీంనగర్ గ్రామీణ ఏసీపీ వి.తిరుపతి ఆధ్వర్యంలో నిందితుడిని పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన చొప్పదండి సీఐ సి.హెచ్ రమేష్, ఎస్సై చంద్రశేఖర్, కానిస్టేబుళ్ళు కె.లక్ష్మిపతి, ఎన్.శ్రీనివాస్, జి.కోటేశ్వర్, ఎ.సంతోష్, ప్రదీప్‌లను కమిషనర్ అభినందించి నగదు రివార్డులను అందించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమా ఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్ పెప్పర్ ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్ పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ముద్దుగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కొ అండ్ కొఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడో చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

మా — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలిమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

HBO — ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, **మధ్యాహ్నం:** 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, **సాయంత్రం:** 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, **రాత్రి:** 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. చూడి పశువుల పోషణలో జాగ్రత్తలు
2. పత్తి పంటలో ప్రస్తుత యాజమాన్యం -సస్యరక్షణ చర్యలు
3. అధిక దిగుబడుల కోసం - కందిలో చేపట్టాల్సిన సమగ్ర సస్యరక్షణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. నిరుపయోగంగా లెండీ మత్స్య బీజ క్షేత్రం వలసబాటలో వందలాది కుటుంబాలు
2. ఈ నెల 27 నుంచి ఉద్యాన మహోత్సవం కొత్తపంటలు, పద్ధతులపై అవగాహన

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

అధిక వర్షాలు - పైర్లలో జాగ్రత్తలు

రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా వివిధ పంటల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, అపరాల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని ఖమ్మం ఏరువాక సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

పత్తి పంటలో... : ★ సాధ్యమైనంత వరకు చేలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు నీటిని మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకొని తీసివేయాలి.

★ వర్షాలు తగ్గిన వెంటనే భూమిలో తేమను తగ్గించుకోటానికి అంతర సేద్యం చేయాలి. ★ అంతర సేద్యం చాలా రోజుల వరకు వీలుకాకపోతే కలుపు సమస్య ఎక్కువగా ఉంటే విత్తిన 45-60 రోజుల పైరులో ఎకరాకు 400 మి.లీ. క్విజలోపాప్ ఇథైల్ + పైరిథయోబాక్ సోడియం 250 మి.లీ. కలిపి పిచికారీ చేసి కలుపును నివారించుకోవాలి.



★ వర్షాలు తగ్గిన వెంటనే బురద పదునులో ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేసుకోవాలి. విత్తేటప్పుడు భాస్వరం వేయని రైతులు ఎకరానికి 50 కిలోల డీఏపీని విత్తిన 20-25 రోజుల సమయంలో వేసుకోవాలి. ★ అధిక వర్షాలకు వేరుకుళ్లు తెగులు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి, మొక్క మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి.

మొక్కజొన్నలో...: ★ మొక్కజొన్న అధిక తేమను తట్టుకోలేదు. సాధ్యమైనంత త్వరగా అంతరకృషి చేయటం ద్వారా తేమను తగ్గించుకోవాలి. ★ చేలో నిల్వ వర్షపు నీటిని కాల్వలు బోదెల ద్వారా ఎప్పటికప్పుడు తీసివేయాలి. ★ తేమ ఎక్కువగా ఉన్న మొక్కజొన్న పొలంలో ఎకరాకు 25 కిలోల యూరియా + 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కల మొదళ్ల దగ్గర వేసుకుంటే కొంతవరకు తేమ ఒత్తిడిని తట్టుకుంటుంది. ★ మొక్కజొన్నలో అంతరకృషి ఆలస్యమైతే, కలుపు నివారణకు టిమ్‌బొట్రియాన్(లాడిన్) కలుపు మందును ఎకరాకు 115 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

అపరాలు, మిరపలో...: ★ పెసర, మినుము పైర్లలో పేనుబంక, లద్దెపురుగు ఆశించే అవకాశం ఉన్నందున, ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ★ 20-25 రోజుల దశలో ఉన్న పెసర, మినుము పైర్లలో కలుపు అధికంగా ఉంటే.. అంతరసేద్యం వీలుకానప్పుడు ఇమజిథాపిర్ అనే కలుపు మందును 200 లీటర్ల నీటిలో 200 మి.లీ. కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారీ చెయ్యాలి. ★ వర్షాలకు అపరాల పంటలకు ఆకుమచ్చ తెగులు ఆశించే ప్రమాదం ఉంది. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. ★ మిరప నారుమళ్లలో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

★ అధిక వర్షాలకు మిరప నారుకు నారుకుళ్లు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో 2, 3 సార్లు నారుమళ్లను తడపాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. చౌడు, క్షార నేలల్లో తప్ప అన్ని నేలల్లో సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు కూడా అనుకూలమే.

✦ 60×60×60 సెం.మీ. పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రా. ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి.

✦ మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండుబారతాయి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

✦ కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రా. నత్రజని, 125 గ్రా. భాస్వరం, 125 గ్రా. పొటాష్ వేసుకోవచ్చు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

అన్నివిధాలా ఆదుకుంటాం

-బాజిరెడ్డి గోవర్ధన్, గ్రామీణ ఎమ్మెల్యే



మంచిప్పలో నిర్మించ తలపెట్టిన రిజర్వాయర్ చరిత్రలో నిలువనుంది. సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి ఇక్కడ 3.5 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కాళేశ్వరం ద్వారా నీటిని తరలించి ఇందులో నింపుతారు. దీని కింద జిల్లాలోని 1.80 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు రెండు పంటలకు అందుతుంది. అయితే ప్రాజెక్టు నిర్మాణం కింద భూములు, ఇళ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుంది. ఈ విషయమై ఇప్పటికే సీఎం కేసీఆర్‌ను నేను ప్రత్యేకంగా కలిసి చర్చించాను. 2013 చట్టం ప్రకారమే నిర్వాసితులకు పరిహారం ఇచ్చే విషయమై సీఎం సానుకూలంగా ఉన్నారు. కాల్వలు నిర్మిస్తే ఎక్కువ భూములు కోల్పోవాల్సి వస్తుందని సీఎం దృష్టికి తీసుకెళ్లగా పైపులైన్ల ద్వారా నీటిని తరలించేందుకు సీఎం అంగీకరించారు. నిర్వాసితులకు అన్నివిధాలా న్యాయం జరిగే వరకు నావంతు కృషి చేస్తా. రిజర్వాయర్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రైతులకు ఎంతో మేలు చేకూరనుంది.

నేనూ రైతు బిడ్డనే

- గణేశ్ గుప్తా, అర్బన్ ఎమ్మెల్యే



నేను కూడా ఓ రైతు బిడ్డనే. చిన్నప్పుడు నుంచి రైతుల కష్టాలు నాకు తెలుసు. మీ భూములు కోల్పోతున్నందుకు పడుతున్న బాధ నాకు అర్థమవుతుంది. ఆందోళన పడటంలో తప్పులేదు. కానీ, సుభిక్షమైన జిల్లాగా నిజామాబాద్ మారాలంటే నీటి వనరులు ఏర్పాటు చేసుకోక తప్పదు. ప్రస్తుత కరవు పరిస్థితులను అధిగమించాలన్న ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకించి ప్రాజెక్టు ఏర్పాటైతే నిజామాబాద్ నగరానికి కూడా తాగునీటికి ఢోకా ఉండదు. భూములు కోల్పోతున్నాం మా పరిస్థితి ఏమిటనే ఆందోళనలు వీడండి. జిల్లా ఎమ్మెల్యేలందరం మీకు అండగా ఉంటాం. న్యాయబద్ధంగా అందాల్సిన పరిహారాన్ని పూర్తిస్థాయిలో అందించేలా చేస్తాం.

భవిష్యత్తులో మంచి ఫలితాలు

-జీవన్‌రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే



ప్రాజెక్టుల నిర్మాణం వల్ల తొలుత ఇబ్బందులు ఉన్నప్పటికి భవిష్యత్తు రోజుల్లో మంచి ఫలితాలు ఉంటాయి. నా నియోజకవర్గంలో 1964లో ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణం కింద పదుల సంఖ్యలో ఊళ్లు ముంపుకు గురయ్యాయి. వాటి ఫలితాలు ఇప్పుడు నియోజకవర్గ ప్రజలకు అందుతున్నాయి. ఇప్పుడే ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా సీఎం చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో నీటి సమస్య రావొద్దని ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నారు. మంచిప్ప ప్రాజెక్టు కింద నిర్వాసితులవుతున్న వారికి అన్నివిధాల మా సహకారం అందిస్తాం.



ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన రైతులు

సంక్షిప్తంగా..

- ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి కాలుష్య నియంత్రణ మండలి అధికారులు రైతులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు వివరంగా తెలియజేశారు. ప్రాజెక్టు ఏర్పాటు వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని వివరించారు. పైగా ప్రాజెక్టు ఏర్పాటు అయిన అనంతరం పరిసర ప్రాంతాల్లో వృక్ష సంపద పెరుగుతుందని తెలియజేశారు.
- ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా వచ్చిన పలువురు రైతులు తమకు మాట్లాడే అవకాశం కల్పించలేదంటూ నినాదాలు చేశారు. తమకు ప్రాజెక్టు నిర్మాణం వద్దని, ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండు చేశారు. భూ నిర్వాసితులకు కాకుండా ఇతరులకు అవకాశం కల్పించటమేమిటని మండిపడ్డారు. భూనిర్వాసితులందరిని దూరంగా కూర్చోబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

సర్వం కోల్పోతున్నాం.. సాంత్వన కల్పించండి

- **2013 చట్టం ప్రకారమే పరిహారం కావాలి**
- **కోల్పోయిన భూమికి బదులు ఇవ్వండి**
- **ప్రజాభిప్రాయ సేకరణలో నిర్వాసితులు**

న్యూస్‌టుడే, ఇందూరు సిటీ, మోపాల్ : ఒకటి కాదు. రెండు కాదు. కొన్ని వందల ఏళ్ల నుంచి తాము ఊళ్లో నివసిస్తున్నాం. తరతరాలుగా ఈ ప్రాంతాల్లోనే కూలీ నాలీ చేసుకొని జీవిస్తున్నాం. వ్యవసాయమే మాకు ప్రధాన జీవనోపాధి. అలాంటి ఊరిని, ఇంటిని వదిలి వెళ్లటం అంటే మావాళ్ల కాదంటూ కొందరు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాము కోల్పోతున్న భూమికి బదులు భూమిని, ఇళ్లకు బదులు ఇళ్లు, నిరుద్యోగులవుతున్న వారికి జీవనభృతి కల్పిస్తే అంగీకరిస్తామని మరి కొంత మంది రైతులు స్పష్టం చేశారు. 2013 చట్టం ప్రకారమే నిర్వాసితులకు పరిహారం వర్తింప జేయాలని రైతు సంఘాలు డిమాండు చేశాయి. రైతుల శ్రేయస్సు కోసమే నీటిని తరలించేందుకు రిజర్వాయర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, దీనివల్ల లక్షల ఎకరాలకు సాగునీరు అందనుందని ప్రజాప్రతినిధులు వివరించారు. మోపాల్ మండలంలోని మంచిప్పలో నిర్మించ తలపెట్టిన రిజర్వాయర్‌కు సంబంధించి మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. నిజామాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అధ్యక్షతన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. దీనికి ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేశ్ గుప్తా, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, షకీల్ అహ్మద్, ఎమ్మెల్సీలు వీజీ.గౌడ్, రాజేశ్వర్, నిజామాబాద్ నగర మేయర్ ఆకుల సుజాత, నిజామాబాద్ మండలం ఎంపీపీ యాదగిరితో పాటు పలు మండలా ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, గ్రామాల సర్పంచిలు, రైతు సంఘాల ప్రతినిధులు, వామపక్షాల నాయకులు, మంచిప్ప, బైరాపోర్, కాల్‌పోల్, అమ్రాబాద్ తదితర గ్రామాల నుంచి రైతులు, ప్రజలు హాజరయ్యారు.

రైతుల శ్రేయస్సే సీఎం లక్ష్యం

-వీజీ గౌడ్, ఎమ్మెల్సీ



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రైతుల శ్రేయస్సు కోసమే అన్నిరకాలుగా కృషి చేస్తున్నారు. కొత్తగా ప్రాజెక్టులు ఏర్పాటైతే ఆయకట్టు సాగు పెరుగుతుంది. పశు సంపద అభివృద్ధి చెందుతుంది. మత్స్య కారులకు ఉపాధి దొకటంతో పాటు అన్ని కులవృత్తులకు కూడా చేతి నిండా పని దొరుకుతుంది. రైతులు రెండు పంటలుగా సమృద్ధిగా పండించుకోవచ్చు.

రాష్ట్రంలోనే జిల్లాకు ప్రత్యేక స్థానం

-డి.రాజేశ్వర్, ఎమ్మెల్సీ



పంటల దిగుబడిలో నిజామాబాద్‌ది ప్రత్యేక స్థానం. ఉమ్మడి రాష్ట్రంలోనూ ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోను నిజామాబాద్ జిల్లా వ్యవయసాయం పరంగా ముందు వరుసలో ఉంది. ఇక్కడ దిగుబడి అయ్యే పంటకు ఇతర రాష్ట్రాల్లో డిమాండు ఉంది. ఈ జిల్లాను మరింత సస్యశామలం చేసి రైతుల్ని ఆర్థికంగా వృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో జిల్లాలో కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకి కేసీఆర్ నిర్ణయించారు. దీంట్లో భాగంగానే మంచిప్ప రిజర్వాయర్ నిర్మిస్తున్నారు. దీని పరంగా నిర్వాసితులకు న్యాయబద్ధంగా అందాల్సిన పరిహారం సకాలంలో ఇప్పించేలా కృషి చేస్తాం.

2013 చట్టం ప్రకారమే పరిహారం ఇవ్వాలి

-ప్రభాకర్, పెద్ది వెంకట్రాములు, సీపీఐఎంఎల్, సీపీఎం నేతలు

ప్రాజెక్టు ఏర్పాటు వల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందంటే మా మద్దతు ఉంటుంది. అంతేగాని రైతులకు అన్యాయం జరిగితే మాత్రం సహించేది లేదు. రైతుల పక్షాణ పోరాటాలు చేస్తాం. 2013 చట్టం ప్రకారమే నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి. నిరుద్యోగులైన యువతీ, యువకులకు నెలకు రూ.2 వేల జీవనభృతి అందించాలి. వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కూలీలకు ప్రత్యామ్నాయ పనులు చూపాలి.

ప్రత్యామ్నాయంగా దారి చూపాలి

-ప్రతాప్ సింగ్, బైరాపూర్



తరతరాలుగా ఊళ్లో జీవిస్తున్నాం. గ్రామస్థులకు వ్యవసాయమే జీవనాధారం. ఇంకో పని చేయటం తెలియదు. ఇలాంటి వారందరు ఉన్నపలంగా ఊళ్లు, ఇళ్లు వదిలితే తర్వాత పరిస్థితి ఆందోళనకరమే. ప్రత్యామ్నాయంగా మా అందిరికి దారి చూపాలి. భూములు కోల్పోతున్నందుకు తిరిగి భూములు ఇవ్వాలి. పరిహారం కూడా 2013 చట్టం ప్రకారమే చెల్లించాలి.

ప్రాజెక్టు నిర్మాణంపై పునరాలోచించాలి

-కె.యాదగిరి, నిజామాబాద్ ఎంపీపీ



మంచిప్పలో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి. మొత్తం 3.5 టీఎంసీల నీటి సామర్థ్యంతో ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. అయితే ప్రస్తుతం కొండెం చెరువు ఒక టీఎంసీ సామర్థ్యం కలిగి ఉంది. దీనితో పాటు లక్ష్మి కాలువ, మాసాని చెరువు, కంజర్, కాల్‌పోల్ చెరువుల సామర్థ్యం కూడా బాగా ఉంది. నిజానికి వీటిని అభివృద్ధి చేస్తే దాదాపు 4.5 టీఎంసీల నీరు నిల్వ చేసే అవకాశం ఉంటుంది. ఇవన్నీ కూడా గొలుసు కట్టు చెరువులు కావటం విశేషం. ఇందులో ఏ చెరువులో నీరు ఉన్నా మరో చోటుకి సులువుగా తరలించుకోవచ్చు. దీని వల్ల ఆయకట్టు రైతులకు కూడా మేలు జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న గ్రామాలు, తండాలు ఉనికి కోల్పోయే ప్రమాదం ఉండదు. ప్రభుత్వం ఈ విషయమై ఆలోచన చేస్తే బాగుంటుంది. అంతేకాని గ్రామాలు, తండాలు ఉనికి కోల్పోయేలా ప్రాజెక్టుని నిర్మిస్తే పెద్ద ప్రయోజనమేమీ ఉండదు. దీనిపై జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం కేసీఆర్‌తో చర్చిస్తే బాగుంటుంది.





Downloaded from PaperBoy App https: